17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

అనంతపురం | శ్రీ సత్యసాయి

గురువారం | 22 ఫిబ్రవరి 2024 | పేజీలు 13

## ఎన్నికలలో సెక్టార్ అధికారులదే కీలకపాత్ర



### జిల్లా కలెక్టర్‌అరుణ్ బాబు

పుట్టపర్తి మేజర్ న్యూస్:
త్వరలో జరుగునున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణ లో భాగంగా ఎన్నికల విధులను నిర్వర్తించే సెక్టార్ మరియు పోలీసు సెక్టార్ అధికారుల పాత్ర చాలా కీలకమైనదని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎన్నికల ప్రక్రియపై సెక్టార్ మరియు పోలీసు సెక్టార్ అధికారులకు జరిగిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, మాస్టర్ ట్రైనర్- కదిరి డివిజన్ స్థాయి అభివృద్ధి అధికారి సూర్యనారాయణ, ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ మైనుద్దీన్ లు పాల్గొన్నారు. తొలుత సెక్టార్ మరియు పోలీస్ సెక్టార్ అధికారులు నిర్వహించవలసిన ఎన్నికల విధులను,అమలు చేయవలసిన అధికారాలను గురించి జిల్లా కలెక్టర్ పలు అంశాలను వివరిస్తూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు. మొదట పుట్టపర్తి, ధర్మవరం, పెనుగొండ , కదిరి నియోజక వర్గాలకు అనంతరం హిందూపురం, మడకశిర నియోజక వర్గాలకు చెందిన అధికారులకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

మిగతా 3లో

## పకడ్బందీగా కొనసాగుతున్న దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ యం. గౌతమి



**రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలి**

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:
ప్రత్యేక ఓటరు సవరణ జాబితా కార్యక్రమం- 2024 కింద చేపడుతున్న కంటినేషన్ అప్డేషన్ లో భాగంగా ఫామ్- 6, 7, 8 దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలియజేశారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుది ఓటర్ల జాబితా విడుదల అనంతరం కంటినేషన్ అప్డేషన్ లో భాగంగా ఫామ్- 6, 7, 8 దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ చేపడుతున్నామన్నారు. ఫామ్- 6, 8కి సంబంధించి ఎలాంటి సమస్య లేదని, ఫామ్- 7కి సంబంధించి డెత్ కేసులు, డూప్లికేట్ కేసులను పరిశీలన చేసి పరిష్కరిస్తున్నామన్నారు. ఎపిక్ కార్డుల జనరేషన్ కి సంబంధించి వచ్చే మంగళవారం నాటికి జిల్లాకు 2.30 లక్షల కార్డులు రానున్నాయని, వాటిని పోస్టాఫీస్ ద్వారా ఓటర్లకు అందజేస్తామన్నారు. ఎపిక్ కార్డులను సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా అనేది పరిశీలన చేయడం జరుగుతోందన్నారు. హెూమ్ ఓటింగ్ కు సంబంధించి 80 ఏళ్ళు పైబడిన సీనియర్ సిటిజన్లు, పిడబ్ల్యుడి ఓటర్లు ఎంతమంది ఉన్నారు. అనేది క్షేత్రస్థాయిలో బిఎల్వోల చేత గుర్తించడం జరుగుతోందని తెలిపారు. పోలింగ్ స్టేషన్స్ కు సంబంధించి 1,500 ఓటర్ల సంఖ్య దాటిన చోట ఈ వారంలోపు నూతన పోలింగ్ స్టేషన్స్ ను ఏర్పాటు

మిగతా 3లో

## కళ్యాణదుర్గంలో టిడిపి విభేదాలకు చెక్



### తెలుగుదేశం పార్టీ కోసం ఎంతవరకైనా త్యాగం చేయడానికి సిద్ధం

02

**మాజీ శాసనసభ్యుడు ఉన్నాం హనుమంతరావు చౌదరి, నియోజకవర్గ ఇన్చార్జి ఉమామహేశ్వర్ నాయుడు పిలుపు**

**పార్టీ కోసం సమిష్టిగా కృషి చేద్దాం**

**ఇరువురి కలయికతో పార్టీలో నూతన ఉత్సాహం**

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :
కళ్యాణదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో గత సార్వత్రిక ఎన్నికల నుంచి ఉన్నం వర్సెస్ ఉమామహేశ్వర నాయుడు వర్గాల మధ్య తెలుగుదేశం పార్టీ టికెట్ పూర్ నుంచి మొదలైన వర్గ విభాగాలు గత సార్వత్రిక ఎన్నికలలో ఉమామహేశ్వర నాయుడు కి అధిష్టానం టికెట్ కేటాయించడంతో మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు చౌదరి వర్గీయులు మధ్య తీవ్ర అంతరాయం ఏర్పడి ఎవరికివారు దూరంగా ఉంటూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు కేవలం నామ్ కి వస్తా అన్నట్టుగా తెలుగుదేశం పార్టీ కోసం ఎవరికి వారు పార్టీ చేపట్టిన వివిధ కార్యకలాపాలు నిర్వహిస్తూ కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలను కన్ఫ్యూజన్ అయోమయం గందరగోళ పరిస్థితుల్లో నెట్టింది. తెలుగుదేశం పార్టీ నాయకులు కానీ కార్యకర్తలు కానీ ఏ వర్గం వైపు మొగ్గుచూపాలో ఎటు వెళ్లాలో దిక్కుతోచని పరిస్థితుల్లో పార్టీ కార్యకర్తలు గందరగోళంలో పడ్డారు. అయితే వీటన్నిటికీ కాలమే సమాధానం చెబుతుందన్నది నగ్న సత్యంగా కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలే ఇందుకు నిదర్శనం అని చెప్పవచ్చు. నిన్న మొన్నటి వరకు తెలుగుదేశం పార్టీ ఉన్న వర్గం వర్సెస్ ఉమామహేశ్వర నాయుడు వర్గాల మధ్య పచ్చి గడ్డి వేస్తే భగ్గుమన్న స్థాయిలో కార్యకలాపాలు జరిగాయి. అందుకు చాలా చాలా రకాలుగా ఉదాహరణలు ఉన్నాయనేది నియోజకవర్గ ప్రజలకు తెలిసిందే. అయితే కొన్ని సమస్యలకు కాలమే సమాధానం చెబుతుంది అనేది నిజం అయితే కళ్యాణదుర్గం నియోజకవర్గం లో గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీని అంటిపెట్టుకొని అష్ట కష్టాలు పడుతూ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ వచ్చి అనేకమైన



విలేఖరుల సమావేశంలో గోనుగుంట్ల ఫైర్

## ప్రజల సొమ్మంతా బినామీ కంపెనీలకే!!

### రాష్ట్రంలో వైసీపీది దోపిడీల రాజ్యం

ధర్మవరం మేజర్ న్యూస్ :
ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ఈ చేత్తో బటన్ నొక్కి ఆ చేత్తో ప్రజల సొమ్మంతా బినామీల కంపెనీలకు దోచేయగా స్థానిక ఎమ్మెల్యే గుడ్మార్నింగ్‌ను కబ్జాల మార్నింగా మార్చి రూ.వేలకోట్లకు పడగలెత్తారని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ విమర్శించారు. బుధవారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న కబ్జాలు దోపిడీలు దౌర్జన్యాల ద్వారా ప్రజలు పడుతున్న బాధలపై గోనుగుంట్ల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ప్రభుత్వం ఎవరికివారు ప్రజలపై పడి పీక్కుతింటున్నారని ఆయన పేర్కొ న్నారు. ధర్మవరమంతా గుంతలమయ మైతే వాటిని సరిచేయాల్సిన స్థానిక ఎమ్మెల్యే మా ఒత్తిళ్లకు తలొగ్గి ఒకటిరెం డు చోట్ల పూడ్చారే కానీ మిగిలిన చోట్ల అలాగే వదిలేశారన్నారు. గంజాయి, గుట్కా, మట్కా, విచ్చలవిడిగా సాగుతోం ది కానీ నాడు-నేడు పనులు మాత్రం మధ్యలోనే ఆగిపోవడం చూస్తుంటే విద్యాబోధన పట్ల జగన్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉందో తెలుస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఏకంగా 9 సార్లు కరెంటు చార్జీలు పెంచి ప్రజల నుంచి నిట్టనిలువునా దోపిడి చేసిందన్నారు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకులు ఆకాశాన్ని అంటి సామాన్యమానవునికి పెనుభారంగా మారిందన్నారు. ఇసుక, మట్టి,కంకర పదింతలు పెంచడంతో పేదవారికి ఇళ్లు కట్టుకోవడం కూడా భారమై మధ్యలోనే వదిలేసే పరిస్థితి నెలకొందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి గుడ్మార్నింగ్ను కబ్జా మార్నింగ్ మార్చేశాడని ఆయన పేర్కొన్నారు. ఈ కబ్జాలు, దౌర్జన్యాల ద్వారా రూ.4వేల కోట్లకు పైగా దోచేశారని ఆయన విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చు తున్నా ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టి నట్టు కూడా లేదని దీంతో తామే నడుము బిగించి తన సొంత నిదులతో గ్రామాల్లోకి వెళ్లి తాగునీటి ఎద్దడి నివారణకు కృషిచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని చేసిన పొరపాట్లు సరిదిద్దు కోవాలని ఆయన హితవు పలికారు. ఉండే ఈ కొద్ది రోజులైన పేదలకోసం పనిచేయాలని లేదంటే ప్రజలే ఓటు ద్వారా మీకు బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిష్ రాజు, అరవింద రెడ్డి, పరమేష్ రేగాటిపల్లి చిలకం సూర్యనారాయణ రెడ్డి, రాప్తాటి రాము రాయల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

### అనంతకు చెందిన ఎస్సై తెలంగాణలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి



**• భూత్పూర్ వద్ద ఘటన • ముగ్గురు అక్కడికక్కడే మృతి**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్నగర్ జిల్లా భూత్పూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నగరంలోని రెవెన్యూ కాలానికి చెందిన ఎస్సై రమణతో పాటు ఆయన అల్లుడు పవన్ సాయి కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గత వారం రోజుల క్రితం తన కుమార్తె అనూష అల్లుడు పవన్ సాయి కుమార్ తో నగరంలోని ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ లో అత్యంత వైభవంగా వివాహాన్ని నిర్వహించారు. వివాహ తంతు ముగిసిన అనంతరం నేడు హైదరాబాదుకు అత్తగారింటికి దిగబెట్టేందుకు వెళుతుండగా భూత్పూర్ వద్ద ముందు వెళ్తున్న

మిగతా 4లో

# ఇంటర్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి



## ఇంటర్మీడియట్ పరీక్షల విభాగం కన్వీనర్ వెంకటరమణ నాయక్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు మానసిక ఒత్తిడి గురవకుండా పరుపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని ఇంటర్మీడియట్ పరీక్షల విభాగం జిల్లా కన్వీనర్, జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి వెంకట రమణ నాయక్ ఆయా కళాశాలల అధ్యాపకులకు సూచించారు. బుధవారం నగర శివారులోని రుద్రంపేట బైపాస్ లో ఉన్న సత్యసాయి, ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఒత్తిడి, ఆత్మహత్యల నివారణ పై ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్, ప్రైవేట్ కార్పొరేట్ జూనియర్ కళాశాలల కౌన్సిలర్లకు బుధవారం ఒక్కరోజు శిక్షణ తరగతులను వర్చువల్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ నాయక్ ఇంటర్మీడియట్ లో ర్యాంకులు పేరుతో విద్యార్థులను ఒత్తిడి గురవకుండా, ప్రశాంతంగా చదువుకుని పరీక్షలు రాసే విధంగా ఆత్మస్థైర్యాన్ని నింపాలని ఆయన సూచించారు. కేవలం పరీక్షల సమయంలో చదువులో బట్టి చదువులకు స్వస్తి పలికి అర్థం చేసుకొని పరీక్షలు రాసేలా విద్యార్థులకు సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ఇంటర్మీడియట్లో మార్కులు తక్కువ వచ్చిన ఎలాంటి మానసిక వేదనకు గురికాకుండా ఆత్మహత్యల వైపు విద్యార్థులు వెళ్లకుండా ఉండేలా కళాశాల యాజమాన్యాలు సూచనలు ఇవ్వాలని తెలియజేశారు.

# గుమునూరు నారాయణ పట్టణంలో పర్యటన

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరఫున గుమ్మలూరు జయరామ్ కి టికెట్ వస్తుందన్న నేపథ్యంలో జయరామ సోదరుడు నారాయణ పామిడి పట్టణంలో పార్టీ కార్యాలయం కోసం స్టేట్ బ్యాంక్ సమీపంలో ఉన్నటువంటి ఒక కార్యాలయం, ఎద్దులపల్లి రోడ్డులో ఇంటిని చూసేందుకు నారాయణ వచ్చినందుకు నారాయణ బంధువులు అనుచరులు పట్టణంలో హల్చల్ చేస్తూ పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. నారాయణ రాకతో పామిడి పట్టణంలో తెలుగుదేశం పార్టీలో కొంతమంది ఉత్సాహంగా పాల్గొంటూ మరి కొంతమంది నిరుత్సాహంగా ఉన్నారు. ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చంద్రబాబునాయుడు ఎవరికి టికెట్ ఇచ్చిన వారికి కలిసికట్టుగా పనిచేస్తే రాబోయే రోజుల్లో కార్యకర్తలకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, వాల్మీకి సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



## ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, ఉరవకొండ డివిజన్ మలేరియా నివారణాధికారి భక్తుల కోదండ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక శివరామిరెడ్డి కాలనీ సమీపంలో ఉన్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఎంపీపీ వెలిగొండ నరసింహులు అధికారులతో కలిసి తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలోని పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించి విద్యార్థులతో కలిసి వివరాలపై ఆరా తీశారు. మౌలిక వసతులు లోపించి విద్యార్థినిలు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. గురుకులం విద్యార్థినులను సమావేశపరిచి వారికి ఆరోగ్య విద్య పై మలేరియా నియంత్రణ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి అవగాహన కల్పించారు. విద్యార్థినీలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, అదేవిధంగా పాఠశాల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. గురుకులం పాఠశాల లోని పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దోమల నివారణ లో భాగంగా మురుగునీరు నిల్వలున్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, పి ఆర్ జె ఈ మధుసూదన్ రావు, ఇన్చార్జి ప్రిన్సిపల్ సునీత, వైస్ ప్రిన్సిపాల్ జయ, రాజేష్, గురుకులం పాఠశాల సిబ్బంది, ఐదవ సచివాలయ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై దాడి దుర్మార్గం

## తీవ్రంగా ఖండించిన రాయలసీమ జర్నలిస్టు ఫోరం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగర శివారులోని రాప్తాడు సమీపంలో ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి చీఫ్ ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లరి మూకలు దాడి చేయడం దుర్మార్గమని రాయలసీమ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు కంచం ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ ధ్వజమెత్తారు. జర్నలిస్టులపై అల్లరి మూకలు దాడి చేసి గాయపరచడం ప్రజాస్వామ్యానికే కలంకమని వారు మండిపడ్డారు. ఇలాంటి చర్యలను ప్రజాస్వామ్యవాదులు మానవతావాదులు తీవ్రంగా ఖండించాలని డిమాండ్ చేశారు. ఈనెల 22వ తేదీన అనంతరం నిర్వహించనున్న చలో అనంతపురం కార్యక్రమానికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు నాగభూషణం, ఎం సురేష్, రామాంజనేయులు, రామకృష్ణ, సురేష్ మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గంలో టిడిపి విభేదాలకు చెక్

మొదటి పేజీ తరువాయి

కేసులు సమస్యలు ఎదుర్కొంటూ వస్తూ తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ పార్టీ ఉనికి కోసం రకరకాలుగా ఇబ్బందులను ఎదుర్కొని అటువంటి వారికి కాకుండా అయితే అనూహ్యంగా కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీలో ఎవరో ఒక అనామక ధనిక వ్యాపారవేత్త అయిన కాంట్రాక్టర్ కళ్యాణదుర్గంలో రంగ ప్రవేశం చేసి టిడిపి పార్టీ అసెంబ్లీ అభ్యర్థి నేనేనంటూ నానంగా అమలు చేస్తూ ఉండడం విడ్డూరంగా ఉందని స్థానికంగా అటు హనుమంతరావు చౌదరి గాని ఉమామహేశ్వర నాయుడు పార్టీ అధిష్టానంకానీ వారిని కాకుండా ఎవరో కళ్యాణదుర్గం అపరిచితుడు అని తీసుకొనువచ్చి పార్టీ అధిష్టానం అభ్యర్థి నేనే అంటూ నానా హంగామా చేస్తున్నాడు విడ్డూరంగా ఉందని స్థానికంగా అటు హనుమంతరావు చౌదరి కానీ ఉమామహేశ్వర నాయుడు కానీ కాదని ఎవరు కళ్యాణదుర్గాన్ని అపరిచితుడుగా ఉన్న అభ్యర్థిని తీసుకోవడం పట్ల నియోజకవర్గ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ఈ విషయం పట్ల తెలుగుదేశం అధిష్టానం పునారాలోచించాల్సిందేనని,ఈ సందర్భంగా పలువురు టిడిపి సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు అభిప్రాయపడ్డారు అయితే గత 40 సంవత్సరాలుగా టిడిపిని అంటిపెట్టుకొని నిరంతరం పార్టీ కార్యక్రమాల్లో మునిగితేలుతున్న ఉన్న ఉమా వర్గీయులు ను కాదని కళ్యాణదుర్గం అపరిచితుడు ఎవరో పార్టీ నాయకులకు కానీ కార్యకర్తలకు కానీ పరిచయం లేని వ్యక్తిని నియోజకవర్గ అభ్యర్థిని ఎన్నుకోవడం ఎంత మాత్రం ఏ మాత్రం సమంజసం కాదని పార్టీ సీనియర్లు నియోజకవర్గ విశ్లేషకులు పార్టీ అభిమానులు ప్రజలు ముక్తకంఠంతో ఏకీభవిస్తున్న నగ్న సత్యం అనేది అక్షరాల పచ్చి నిజమైనది కళ్యాణదుర్గం ప్రజల అంతర్గత మనోభావం అనేది బల్ల గుద్ది మరీ చెప్పవచ్చు అని ప్రజల మనోభావం. అయితే తెలుగుదేశం అధిష్టానం లోతుగా ఆలోచించి గతం నుంచి పార్టీ కోసం కష్టపడిన ఎవరికైనా కార్యకర్తతో సహా మాలో హనుమంతరావు చౌదరికి గాని లేదా ఉమామహేశ్వరుడు కానీ ఎవ్వరికిచ్చిన మిస్సంకోచంగా పార్టీని గెలిపించుకు తీరుతామని చంద్రబాబుకు కళ్యాణదుర్గం గిఫ్ట్ గా ఇస్తామని ఈ సందర్భంగా ఇన్నాళ్లు ఎడాపెడా మొహం పెట్టుకున్న ఉమా వర్గీయులు కలిసి పనిచేసే పార్టీని గెలిపించుకుంటామని ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే హనుమంత రావు చౌదరి నియోజకవర్గ ఇన్చార్జ్ ఉమామహేశ్వర్ నాయుడు కలిసికట్టుగా ఉమ్మడిగా పోరాటం చేసి నియోజకవర్గాన్ని తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందామని ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ తరుణంలో ఈ ఇద్దరి కలయికతో కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో నూతన ఉత్తేజాన్ని పెంపొందించి కచ్చితంగా పార్టీని నియోజకవర్గంలో గెలిపించుకుంటామని మనోధైర్యాన్ని ఈ ఇద్దరి కలయికతో పార్టీలో పూర్తి నమ్మకాన్ని కల్పించింది. అయితే ఇది ఇలాగే కొనసాగించాలని తెలుగుదేశం పార్టీ అభిమానులు శ్రేయోభిలాషులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నాలుగు గ్రామాల్లో కుట్టుమిషన్ల కేంద్రాలు ఏర్పాటు



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడిపాడు చింతలయపల్లి కొట్టాలపల్లి గ్రామంలో బుధవారం టిడిపి సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి తండ్రి ఆదినారాయణ రెడ్డి జ్ఞాపకార్థం కుట్టుమిషన్ల శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కేంద్రాలు మహిళలకు ఎంతో ఉపయోగపడతాయని వాటి వల్ల కుటుంబాలు బాగుపడతాయని మహిళలు వీటిలో శిక్షణ పొంది ఉపాధి పొందవచ్చని చవ్వా గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రం నాయుడు, బాల ఆంజనేయులు, నారాయణస్వామి, రామచంద్రారెడ్డి, రాజా, గంగరాజు, రఘు, రామచంద్రతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని టీవీ టవర్ సమీపంలో ఉన్న రామకృష్ణ కాలానికి చెందిన లలిత (36) అనే వివాహిత బుధవారం ఉదయం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు వెల్లడించారు. గమనించిన స్థానికులు అనంతపురం ఆసుపత్రికి తరలించక అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విలేకరులపై దాడులు చేసి గాయపరచడం దుర్మార్గమైన చర్య



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** విలేకరులు, ఫోటోగ్రాఫర్లు, పత్రికా కార్యాలయాలపై జరుగుతున్న దాడులపై ఆర్డీఓకు ఎపియుడబ్ల్యుకె వారు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో పాత్రికేయులు, మీడియా పర్సన్స్, ఫోటోగ్రాఫర్లు, పత్రికా కార్యాలయాలపై దాడులు పెరిగి పోయాయని, రాజకీయ పార్టీల మధ్య పోటీ ఉండటం, వాటి మధ్య వైరుధ్యాలు ఉండటం సహజం. కానీ నిస్పక్షపాతంగా వ్యవహరించే మీడియాపై, విలేఖరులపై దాడులుచేసి గాయపరచడం దుర్మార్గమన్నారు. ఇన్నాళ్లూ వార్తల కోసం మీడియాపై, విలేఖరులపై ఆధారడ్డ రాజకీయ నాయకులే ఎన్నికల సమయంలో దాడులకు పాల్పడ్డం మరింత దారుణమైన విషయం. రానున్న మూడు నెలల కాలంలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పత్రికలు, విలేఖరులు, మీడియా ప్రతినిధులపై మరిన్ని దాడులు జరక్కుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల అధికారిగా దౌర్జన్యపరులపై చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసులకు ఆదేశించాలని, ఇప్పటి వరకూ దాడులు చేసిన వారిపై కఠిన చర్యలకు ఆదేశించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమాలు విలేకరులు, మీడియా ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# 8 బాక్సులు కర్ణాటక మద్యం స్వాధీనం



**రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** కర్ణాటక నుంచి అక్రమంగా పట్టణానికి తరలిస్తున్న కర్ణాటక మధ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు రాయదుర్గం అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు బుధవారం సాయంత్రం తనిఖీలు నిర్వహిస్తుండగా మల్కాపూర్ రోడ్డు లోని చెక్పోస్ట్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు కర్ణాటక మద్యం తీసుకొని వస్తున్నట్లు సమాచారం రావడంతో వారిని వెంబడించి పట్టుకున్నట్లు చెప్పారు. వారి నుంచి ఎనిమిది బాక్సుల కర్ణాటక మద్యం, ఒక ద్విచక్ర వాహనం, ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# కళ్లదానం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని పిల్లిగుండ్ల కాలనీకి చెందిన బి రవి శేఖర్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో వారి కుటుంబ సభ్యులు కంటి దానానికి సుముఖత వ్యక్తం చేశారు. కంటి దానంతో ఇతరులకు కంటి చూపులు అందించడం సమాజానికి ఓ ప్రత్యేక గుర్తింపు అని తెలియజేశారు. ఈ సందర్భంగా వారి సతీమణి సుశీల హైదరాబాద్కు చెందిన ప్రసాద్ ఐ కేర్ ప్రతినిధికి కళ్ళను దానం చేశారు. ఈ సందర్భంగా వారికి ప్రసాద్ ఐ కేర్ ప్రతినిధి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజానికి ఓ ప్రత్యేక స్థానాన్ని దక్కించుకున్నారని కొనియాడారు. ఇలాంటివారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం



**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం కదిరి తెలు గుదేశం పార్టీ అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాను సారం మండల కేంద్రం నందు గాండ్లపెంట తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, ప్రతి ఇల్లు, ప్రతి గడప సందర్శించి కుటుంబ ఆర్థిక పరిస్థితులు, కుటుంబ స్థితిగతులు, దృష్టిలో ఉంచుకొని బాబు షూరిటీ భవి ష్యత్తుకు గ్యారెంటీ బాండ్లను ఇవ్వడం జరిగింది. మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడాలంటే నారా చంద్ర బాబు నాయుడుని ముఖ్యమంత్రిగా, కందికుంట వెంకట ప్రసాద్ ను గెలిపించు కోవాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీలు అందించాలంటే బాబు రావాలని ఈ సంద ర్భంగా గడపగడపకు తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ప్రసాద్, అక్రమ, చంద్ర, గంగరాజు, ఆనంద్, రియాజ్, యునుస్, అంజి, పురుషోత్తం, రవి కుమార్, ఈశ్వర్ రెడ్డి, పలువురు తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పకడ్బందీగా కొనసాగుతున్న దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ

మొదటి పేజీ తరువాయి

చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ స్టేషన్స్ జాబితాను తయారు చేస్తున్నామని, గత ఎన్నికల్లో 90 కన్నా ఎక్కువ ఓటు నమోదు, 10 శాతం కన్నా తక్కువ ఓటింగ్ నమోదు, 75 శాతం ఒక అభ్యర్థికి ఓటు వచ్చినా, తదితర ఏడు రకాల పారామీటర్స్ తో పోలింగ్ స్టేషన్స్ గుర్తించడం జరుగుతోందన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ స్టేషన్స్ తయారు చేయాలని సంబంధిత ఆర్వో, ఎస్డిపిఓ, ఏఆర్ఓ, సిఐలకు ఆదేశించామని తెలిపారు. జంక్ క్యారెక్టర్స్ కు సంబంధించి వచ్చే శనివారంలోగా దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రతివారం జరిగే సమావేశాలను ఉపయోగించుకోవాలన్నారు. కింది స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంలో నిర్వహిస్తున్నారా లేదా అనేది పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, టిడిపి ప్రతినిధి చెరకుతోట పవన్ కుమార్, వైఎస్సార్సిపి ప్రతినిధులు కేవీ రమణ, శ్రీనివాసులు, బిజెపి ప్రతినిధి ఈశ్వర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎంఎండి.ఇమామ్, సిపిఐఎం బాల రంగయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ మసూద్ వలి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సూపరింటెండెంట్ రవికుమార్, ఎలక్షన్ సెల్ సీనియర్ అసిస్టెంట్ శ్యాముల్, తదితరులు పాల్గొన్నారు.

## విడపనకల్లులో పడకేసిన పారిశుద్ధ్యం

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలోని పడక ఎక్కిన పారిశుద్ధ్యం. గ్రామాల్లో ఎక్కడ ఉన్న చెత్త అక్కడే పేరుకుపోయింది. డ్రైనేజీ పైపులో చెత్తాచెదారంతో నిండి దుర్వాసన వస్తుందంటూ గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో బ్లీచింగ్ ఫాగింగ్ గాలికి వదిలేసారంటూ, పలు కాలనీలో ఎక్కడ ఉన్న చెత్త అక్కడే పేరుకుపోయిందని కాలనీ వాసులు తెలుపుతున్నారు. దానికి తోడు విష జ్వరాలు విజృంభిస్తున్నాయంటూ, డెంగ్యూ, మలేరియా రాకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో 'నవరత్నాలు పేదలందరికీ ఇల్లు' సమీక్ష కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు బుధవారం మధ్యాహ్నం ఎంపిడివో కార్యాలయలో 'నవ రత్నాలు - పేద లందరికీ ఇళ్ళు' కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు పనిచేయుచున్న టెక్నికల్ అసిస్టెంట్స్,



ఫీల్డ్ అసిస్టెంట్ లు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ లతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుబ్బ రాజు, హౌసింగ్ ఏఈ శివా రెడ్డి, ఏపీవో భాగ్య లక్ష్మి పాల్గొని టెక్నికల్ అసిస్టెంట్స్ కు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌కు, మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు నవరత్నాల్లో పేదలందరికీ ఇళ్లు లో రూఫ్ లెవెల్ లో ఉన్న ఇంటి నిర్మాణాలను తొందరగా పూర్తిచేసుకునేందుకు సచివాల ఇంజనీర్లకు ఫీల్డ్ అసిస్టెంట్లు తోడ్పాటు అందించి త్వరగా నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సమీక్ష సమావేశంలో అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామ సచివాలయ ఇంజనీర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏపిఎం సద్దానప్పను సన్మానించిన వెలుగు సంఘ సభ్యులు

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** ఆటో డెబిట్ నందు స్త్రీనిధి లోన్స్‌లో జిల్లా లోనే సెట్టూరు మండలం ను ప్రథమ స్థానం నందు నిలిపినందుకు ఏపీఎం సద్దానప్ప ను సీసీ లు వెలుగు సంఘ సభ్యులు వెలుగు కార్యాలయం నందు బుధవారం ఘనంగా సన్మానించారు. శెట్టూరు మండలము నందు స్త్రీ నిధి క్రింద 2023- 2024 ఆర్థిక సంవత్సరంతో 100శాతంగా రూ.5.12కోట్లు మంజూరు చేయడం జరిగింది. కొత్త లోన్లు మంజూరు చేయటమే కాకుండా మంజూరు చేసిన ప్రతి లోను క్రమ పద్ధతిలో గౌరవ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు 'ఆటో డెబిట్' పద్ధతిలో రికవరీ రాబట్టడం జరుగుతున్నది. అనంతపురము జిల్లా లో ప్రతిష్టాత్మకంగా చేపట్టుచున్న స్త్రీ నిధిలోన్‌ల రికవరీలో భాగంగా 10శాతం ఆటో డెబిట్ పూర్తి చేసిన మండలాల్లో శెట్టూరు మండలము ఒక్కటి. స్వయం సహాయక సంఘ సభ్యులు పొందిన లోన్ మొత్తాలకు సంబంధించి చెల్లింపుల ప్రక్రియ క్రమ వాయిదా పద్ధతిలో ఇఎంఐ ప్రకారం చెల్లించవలసిన కంతులను మధ్య వర్తులు లేకుండా నేరుగా స్వయం సహాయక సంఘం ఎస్‌బి



ఖాతాకు జమచేసుకుని సంఘం ఖాతా నుంచి నీరుగా స్త్రీనిధి ఖాతాకు జమ చేసి, సభ్యులపై అధిక వడ్డీ భారం, స్త్రీనిధి రికవరీ సొమ్మును ప్రక్క దారి పట్ట కుండా చేయడమే ఆటో డెబిటను ముఖ్య ఉద్దేశ్యం. జిల్లాలో ఈ ఆటో డెబిట్ పద్ధతిని తీసుకువచ్చిన గౌరవ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు, మహిళా సంఘ సభ్యులు అందరు ధన్యవాదములు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి ఎజిఎం హనుమేశ్‌బాబు, ఎపిఎం సర్దానప్ప, స్త్రీ నిధి మేనేజర్ బి రంగనాథ్ ప్రసాద్, సిసిలు, వివోఏలు హాజరయ్యారు. మండలంలో అత్యధికంగా స్త్రీ నిధి రుణాలు మంజూరు చేసిన సిసి స్వామన్న, విఓఎ అనిల్, విఓఎ మనస, విఓ మరియు మండల ఎపిఎం సద్దానప్పకు జిల్లా ఎజిఎం, స్త్రీ నిధి మేనేజర్ క్లస్టర్ వారు సత్కరించడం జరిగింది.

## ఎన్నికలలో సెక్టార్ అధికారులదే కీలకపాత్ర

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైనదని,ఎన్నికల సమయంలో అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనల మేరకు ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని హితవు పలికారు. శిక్షణ పొందిన రోజు నుంచి పోలింగ్ పూర్తి అయ్యేవరకు తీసుకోవలసిన బాధ్యతలపై విధుల్లో భాగంగా అన్ని అంశాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ముఖ్యంగా ఈవీఎం, వివి ప్యాట్స్ ,హ్యాండ్ బుక్, పోలింగ్ కేంద్రాల వివరాల జాబితా సిద్ధం చేసుకొనుట, బ్యాలెట్ ,కంట్రోల్ యూనిట్ పనితీరు మాక్ పోలింగ్ తదితర పనుల నిర్వహణపై పూర్తిస్థాయిలో సంసిద్ధులై ఉండాలన్నారు. హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి తెలుసుకోవాలని తద్వారా ఎన్నికల విధుల్లో విలువైన మెలుకువలు పొందవచ్చునని కలెక్టర్ సూచించారు. సెక్టార్ మరియు పోలీసు సెక్టార్ అధికారులు సంయుక్తంగా కలిసి పార్లమెంటు, ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్నీ పోలింగ్ స్టేషన్లను రూట్ వారీగా గుర్తించి వాటిని సందర్శించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతుల కల్పనకు వెంటనే చర్యలు తీసుకొని వాటిని పూర్తి చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్ల లో ర్యా%శీ%పుల ఏర్పాటు, మరుగుదొడ్లు ,ప్రహరీ గోడల నిర్మాణం తాత్కాలిక మరమ్మత్తులు, నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీటి వసతి ,ఫర్నిచర్ తదితర ఏర్పాట్ల పై ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. ఎన్నికల ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి ఎన్నికల సామాగ్రి, సిబ్బంది ని తరలించే క్రమంలో ఆయా పోలింగ్ స్టేషన్ ల వరకు రహదారులు, వాహనాల రాకపోకల విషయాలను ముందస్తుగా గ్రహించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. సెక్టార్ అధికారులకు ఎన్నికల సమయంలో మండల మెజిస్ట్రేట్ అధికారులు జారీ చేయడం జరుగుతుందని, జిల్లా సరిహద్దులోని ఆయా నియోజకవర్గ పరిధిలో ఎక్కడికక్కడ వున్న చెక్ పోస్టులు ఉన్న చోట్ల డబ్బు, లిక్కర్ ఇతర వాటితో ఓటర్లను ప్రభావితం చేసే విధంగా వస్తువుల పంపిణీ తదితర చర్యలను అడ్డుకోవాలన్నారు. మరి ముఖ్యంగా క్షేత్రస్థాయిలో సమస్యాత్మక, అత్యంత సమసాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లయితే అట్టి గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టి తాజా స్థితిగతులతో పాటు గత ఎన్నికల్లో చోటు చేసుకున్న సంఘటనలు వివిధ అంశాల ప్రతిపా దికన వాస్తవ విషయాలను ఆ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న తటస్థ వ్యక్తుల ద్వారా వాస్తవ విషయాలను తెలుసుకొని సంబంధిత రిటర్నిం గ్ అధికారి ద్వారా నివేదికను తనకు సమర్పించాలని ఆదేశించారు. అలాగే ఓటింగ్ పోలింగ్ శాతం ఎక్కువ, తక్కువ జరిగిన నేపథ్యంలో గల కారణాలు తద్వారా ప్రతి పోలింగ్ కేంద్ర%శీ% పరిధిలో ప్రశాంత వాతావరణం ఉండే విధంగా, ఓటర్లు స్వచ్ఛందంగా ,స్వేచ్ఛగా ఓటు వేసేలా గట్టి పోలీసు బందోబస్తు తో పాటు భద్రత ఇతర పకడ్బందీ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రధానంగా ఓటర్లను ఓటు హక్కు వినియోగించుకునే విధంగా, ఓటర్లను వివిధ రకాలుగా ప్రభావితం చేసే వ్యక్తులపై ఎన్నికల నిబంధన మేరకు సెక్టార్ అధికారులు కేసులు నమోదు చేయవచ్చునని తెలిపారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా కూడా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఒక మోడల్ పోలింగ్ స్టేషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని దానిని కూడా సెక్టార్ అధికారులు సందర్శించి విధుల పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా జరిగే విధంగా సెక్టార్ మరియు పోలీసు సెక్టార్ అధికారులు తమ వంతుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. అనంతరం ఈవీఎం వినియోగంపై డెమో ద్వారా అవగాహన కల్పించారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి...

### రూ.60.00 లక్షలతో డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన

### రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఆలూరు సాంబ శివారెడ్డి, అన్నారు. గార్లదిన్నె మండలం కల్లూరులో తరిమెల రోడ్డు డ్రైనేజ్ పనులను సాంబశివారెడ్డి, ఎం. వీరాంజనేయులు ప్రారంభించారు. సంజీవరెడ్డి విగ్రహం దగ్గర నుంచి తరిమెల రోడ్డు బైపాస్ వరకు గ్రామ సచివాలయాలు 1-2-3 పరిధిలోని జి. జి.ఎంపీ నిధుల ద్వారా దాదాపు రూ 60.00 లక్షలతో 700 మీటర్ల డ్రైనేజ్ నిర్మాణం చేపట్టనున్నారు. అనంతరం సాంబ శివారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగుతోందన్నారు. గత టీడీపీ పాలనలో గ్రామాల్లో చేసిన అభివృద్ధి శూన్యం అని విమర్శించారు. కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజ్ లేక వర్షాలు వచ్చిన ప్రతిసారీ ప్రజలు ఇబ్బంది పడుతుండటంతో, గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దృష్టికి ప్రజలు సమస్యని తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యకి పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశించారన్నారు. సీఎం జగనన్న చేస్తున్న అభివృద్ధి మరింత మెరుగుపడాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కణంపల్లి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తరిమెల ప్రదీప్ రెడ్డి , ఎంపీపీ వెంకట్ నారాయణ ప్రతినిధులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, మండల అధికారులు, సంబంధిత శాఖ అధికారులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులపై దాడులు నిరసిస్తూ ర్యాలీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో పాత్రికేయులు, పత్రికా కార్యాలయాలపై దాడులను నిరసిస్తూ బుధవారం నగరంలో ఐసా, ఆర్ వై ఏ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐసా రాష్ట్ర అధ్యక్షుడు వేమన, ఆర్ వై ఏ జిల్లా కన్వీనర్ మల్లికార్జున మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి వరసగా పత్రిక కార్యాలయలపై, పత్రిక ఫోటోగ్రాఫర్లపై జరుగుతున్న దాడిని ఖండిస్తూ పెద్ద ఎత్తున విద్యార్థుల ర్యాలీ నిర్వహించారని తెలియజేస్తూ



ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడమే ఈరోజు సమాజంలోఎంతో కీలకమైన పాత్ర పోషిస్తూ పనిచేస్తున్నటువంటి విలేకరులు ఫోటోగ్రాఫర్లు వాళ్ల పని వారు చేసుకుంటూ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయకపోతే రానున్న రోజులలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరు, ఇస్మాయిల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత గర్భిణికి అరుదైన బి నెగిటివ్ రక్తం అందించిన దాత

### రక్తం అందించడంలో ఆపద్బాంధవ ట్రస్ట్ ప్రత్యేక చొరవ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసవం కోసం ఆసుపత్రికి చేరిన బాధిత గర్భిణికి బుధవారం అరుదైన బి నెగిటివ్ రక్తం అందించి



అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు దాత అనంత పురముకు చెందిన విశ్వనాథ్. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండల కేంద్రానికి చెందిన 26 ఏళ్ళ వయస్సు కలిగిన గర్భిణి కాన్పు కోసం అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరారు. బాధిత గర్భిణీని పరీక్షించిన వైద్యులు ప్రసవానికి మునుపే అధిక రక్తస్రావం జరిగినట్లు గుర్తించారు. తక్షణమే అత్యంత అరుదైన బి నెగిటివ్ రక్తాన్ని ఎక్కించాలని వైద్యులు బాధిత కుటుంబ సభ్యులకు తెలిపారు. రక్త సేకరణలో భాగంగా బాధిత కుటుంబ సభ్యులు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రభుత్వ, ప్రవేట్ రక్త నిధులతో పాటు బయట ఎక్కడా రక్తదాత అందుబాటులోకి రాలేదు. సమాచారం అందుకున్న ఆపద్బాంధవ ట్రస్ట్ సభ్యులు అనంతపురముకు చెందిన విశ్వనాథ్ హుటాహుటిన అనంతపురం రక్త నిధికి చేరుకుని రక్తాన్ని అందించి బాధిత గర్భిణీని ఆదుకున్నారు. రక్తదాత ఈడిగ విశ్వనాథకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర సమయంలో బాధితులకు రక్తం అందించి ఆదుకోవడంలో ఆపద్బాంధవ ట్రస్ట్ కృషి అభినందనీయమని పలువురు అభినందించారు.

# మైనార్టీలలోకి వైసీపీ సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకువెళ్ళాలి

## అనంత నేతలకు సజ్జల సూచన



అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ : వైసీపీ పాలనలో మైనార్టీలకు చేకూరిన మేలును ముస్లిం మైనారిటీలలోకి విస్తృతం గా తీసుకు వెళ్లాలని వైసీపీ మైనార్టీ విభాగం నేతలకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. విజయవాడలో వైసీపీ మైనార్టీ విభాగం నేతలలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అనంతపురం మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్ , మైనార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నియాజ్ అహమ్మద్, మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఖాజా పీరా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ జిల్లాలో మైనార్టీ లలో పార్టీ బలోపేతం చేసే దిశగా చేపడుతున్న కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో మైనార్టీలకు అందిన సంక్షేమం, రాజకీయ పదవులలో గుర్తింపు వంటి అంశాలలో రూపొందించిన బ్రోచర్ లపై ఈ సందర్భంగా ఆయన సజ్జల రామకృష్ణ రెడ్డి తో చర్చించినారు. ఇదే సందర్భంలో గతంలో ఎన్నడూ లేని రీతిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముస్లిం మైనారిటీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడంతోపాటు సంక్షేమ పథకాలలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయా అంశాలను జిల్లా పరిధిలోని ముస్లిం మైనారిటీలలోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా పలు అంశాలకు వారితో చర్చించారు.

# సమాజాన్ని మార్చే పత్రికల్లో సూర్య భేష్!!

-నిజాలను నిర్భయంగా బయటపెట్టడంలో సూర్య పత్రిక ముందుంటోంది

-క్యాలెండర్ల ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల



ధర్మవరం మేజర్ న్యూస్ : నిజాలను నిక్కచ్చిగా నిర్భయంగా బయటకు వెలికి తీసి సమాజాన్ని మార్చే పత్రికల్లో నేటి సూర్య దినపత్రిక ముందుంటుందని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ కితాభిచ్చారు. బుధవారం ధర్మవరం పట్టణంలోని తన వ్యక్తిగత కార్యాలయం నందు నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోనుగుంట్ల మాట్లాడుతూ సూర్య పత్రిక ఇటీవల మంచి మంచి కథనాలతో అవినీతిని ఎండగడుతూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. సూర్య పత్రికల్లో జిల్లా వ్యాప్తంగానే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు తో పాటు సమాజానికి తమ ముందు కృషి చేసే వారిని కూడా గుర్తించి వారిని సమాజానికి పరిచయం చేయడంలో కూడా ముందుంటుందన్నారు. భవిష్యత్తులో కూడా సూర్య దినపత్రిక దినదిన అభివృద్ధి చెందుతూ ఉన్నత స్థితికి చేరుకుంటుందటంలో ఎటువంటి అతిశయోక్తి లేదని ఆయన పేర్కొన్నారు. జిల్లా సూర్య పత్రిక మేనేజర్గా బ్యూరోగా లక్ష్మీనారాయణ పత్రిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక సిబ్బంది చింతా రమణ, జాంపుల అజయ్ నాయుడు, మాల గుండ్ల శ్రీకాంత్, జీవి నారాయణ, బిజెపి నాయకులు మల్లేనిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గార్లదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో



గార్లదిన్నె మేజర్ న్యూస్: అనంతపురం డీఈవో బి.వరలక్ష్మి బుధవారం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట గార్లదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడ రికార్డులో కంటే ఎక్కువుగా బియ్యం నిల్వ ఉండటాన్ని గుర్తించి హెచ్ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ఎందుకు ఎక్కువ ఉన్నాయని మూడు రోజుల్లో రిపోర్ట్ పంపించాలని ఆదేశించారు. కట్టెల పొయ్యి మీద వంట ఎ చేస్తుండటంతో గ్యాస్ మీద చేయాలని ఆదేశించారు. అలాగే పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. టీచర్లతో సమావేశమై పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంచడానికి చర్యలు తీసుకోవాలని డీఈవో ఆదేశించారు. అలాగే ప్రైమరీ స్కూల్ ను తనిఖీ చేశారు. అక్కడ రెండో తరగతి విద్యార్థి తో పుస్తకాలు చదివించారు. కిచెన్ షెడ్, వంట తయారు చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే అక్కడే ఉన్న ఏపి మోడల్ స్కూల్ ను తనిఖీ చేశారు. అక్కడ కిచెన్ షెడ్ బాగలేకపోవడం, వంట కూడా కట్టెల పొయ్యి మీద చేస్తుండటాన్ని డీఈవో గుర్తించి వెంటనే వంట చేసే స్థలాన్ని మార్చాలని, కట్టెల మీద కాకుండా గ్యాస్ మీద వంట చేయాలని ఎండిఎం వర్కర్స్, ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అలాగే టీచర్లతో సమావేశమై పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంచడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు పాల్గొన్నారు.

# గ్రామ వాలంటీర్లకు సేవా పురస్కారాలు ప్రదానం

## ముఖ్య అతిథిగా మెట్టు గోవిందరెడ్డి హాజరు



డి.హిరేహాల్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ నందు మండల ఎంపిపి పవిత్ర ఆధ్వర్యంలో వరుసగా 4వ సంవత్సరం మండల గ్రామ వాలంటీర్లకు సేవ పురస్కారాలు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాయదుర్గం నియోజకవర్గం వైసిపి సమన్వయ కర్త మెట్టు గోవింద రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించే విషయంలో ఉత్తమ పనితీరు కనబరిచిన వాలంటీర్లను ప్రభుత్వం ఏటా సత్కరిస్తూ వస్తోంది అని వాలంటీర్లకు వందనం పేరుతో ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన గ్రామ, సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పేరిట అవార్డులను అందించి వారిని సత్కరించి నగదు పురస్కారాలు అందిస్తోంది. ఈ నేపథ్యంలోనే వరుసగా నాలుగో ఏడాది వాలంటీర్లకు వందనం నగదు పురస్కారం కింద అందించే మొత్తాన్ని భారీగా పెంచిందని తెలిపారు. గ్రామ వాలంటీర్లు ప్రతి ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేశారు అని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది అని ఎక్కడికి వెళ్ళిన కూడా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు అని పాదయాత్రలో ఇచ్చిన హామీల్లోఇప్పటికే 98 శాతం మేర నెరవేర్చిన ఘనత మన ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి దక్కుతుంది అని చెప్పారు. నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు మన ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అలాంటి నాయకున్ని మళ్ళీ మనం ముఖ్య మంత్రిగా చేసుకుంటేనే మనమందరం సంతోషంగా పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద వానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందడం జరుగింది అని కాబట్టి ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా వైయస్సార్ పార్టీ అఖండ మెజార్టీ తో గెలిపించాలని పిలుపు నిచ్చారు. అనంతరం మెట్టు గోవింద రెడ్డిని మండల నాయకులు శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజ్ రాజ్ నాయక్, మండల వైసిపి కన్వీనర్ ఎం వన్నూరస్వామి, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి,జిల్లా ఎక్జిక్యూటివ్ సభ్యుడు బసవరాజు, పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్రలి మండల ఎంపిడిఓ రఘునాథ్, తహసీల్దార్ ఈశ్వర రెడ్డి, మండల ప్రత్యేక అధికారి బలరామ్, గ్రామ సచివాలయం కార్యదర్శులు, గ్రామ సర్పంచ్లు శ్రీనివాసులు రెడ్డి, సుదర్శన రెడ్డి, ఓబులాపురం మల్లికార్జున, శ్రీమతి లక్ష్మి, కల్యం నాగరాజు, శివరాం రెడ్డి, భోమ్మన్న, పరమేష్, హను మంతరెడ్డి, గంగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కల్యం సురేష్, సుజి మహేష్, రుద్రమ్మ, గోవింద, తిప్పేస్వామి, వైస్ సర్పంచ్ కరిడి మల్లికార్జున మండల వైసిపి నాయకులు సింగాడి జగదేష్, రహంతుల్ల, గొల్ల సురేష్, మురళీ మోహన్ రెడ్డి, తొండే వెంకటేశ్, సింగాడి మంజు, ఖాసింపిర, తిమ్మరెడ్డి, వెంకటేశ్ రెడ్డి, అంజిరెడ్డి, విజయ గౌడ, ధర్మేంద్ర గౌడ తదితరులు పాల్గోన్నారు.



# ఆసుపత్రికి రహదారి ఏర్పాటు... హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజలు

## స్థలాలను కబ్జా చేస్తే ఊరుకునేది లేదు - కార్యదర్శి చంద్రశేఖర్

అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం పామిడి గ్రామములో నూతనంగా 5.12 కోట్లతో అధునాతన వసతులతో నిర్మించి ప్రారంభించిన ప్రభుత్వ వైద్య శాలకు రహదారి కోసము ప్రజలు మరియు వాహనాలు మరియు అంబులెన్సులు, 104, 108 ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొన్న ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి స్పందించి దీర్ఘకాలికంగా నెలకొన్న రహదారి సమస్యను బుధవారము పరిష్కరించినట్లు పంచాయితీ కార్యదర్శి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమతో పాటు రెవిన్యూ, పోలీసు శాఖా మరియు వైద్య శాఖా వారి సహకారముతో రహదారి ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతము ఆసుపత్రికి లోపలి పోవడానికి, బయటకు పోవడానికి రెండు మార్గాలు ఏర్పాటు చేయడంతో గుర్తించిన మండల, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డికి ప్రత్యక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి కొంతమంది స్థలాన్ని ఆక్రమించుకొని సొంత స్థలంలో బాడుగలు తీసుకుంటూ జంసాలకు అలాంటివారు రోగుల ను ఇబ్బంది పెడుతున్నందున పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనారాయణ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రహదారి ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. వీటితోపాటు కొంతమంది ప్రభుత్వ స్థలాలు కూడా ఆక్రమించారు అలాంటి వారిపై చర్యలు తీసుకుంటే బాగుంటుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో సిఐ రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి నారాయణ రెడ్డి, వైద్యులు ఎల్లప్ప, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వాలంటరీ వ్యవస్థ ద్వారానే ప్రజల వద్దకు సంక్షేమ పథకాలు

## - సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి

కనేకల్లు, మేజర్ న్యూస్ : వాలంటరీ వ్యవస్థ ద్వారానే ప్రజలకు ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు ఇంటి వద్దకే అందుతున్నాయని రాయదుర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి అన్నారు. వరసగా నాలుగో ఏడాది ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు అవార్డుల ప్రదానోత్సవం చేయు కార్యక్రమంలో పాల్గొన్న రాయదుర్గం నియోజవర్గం వై.యస్.ఆర్ సీపీ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తున్న వాలంటీర్లను వరుసగా నాలుగో ఏడాది కూడా సత్కరిస్తున్న నేపథ్యంలో కణేకల్ మండల ప్రజా పరిషత్ నందు రాయదుర్గం నియోజకవర్గం కణేకల్ మండల వాలంటీర్లకు నిర్వహించిన సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాయదుర్గం నియోజవర్గం వై.యస్.ఆర్ సీపీ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి ప్రతి ఒక్క వాలంటీర్ జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి జగనన్న కు మద్దతు తెలపాలని కోరారు. నవరత్నాల పథకాలు, పరిపాలన సంస్కరణలను వివక్ష లేకుండా ప్రతి పేదవాడికి చేరవేసే బాధ్యత తీసుకున్న యువ సైన్యమే వాలంటీర్ వ్యవస్థ, రాబోయే రోజుల్లో వాలంటీర్లు భావి లీడర్లు కాబోతున్నారు. మనం అందించిన సంక్షేమ పథకాలను చేసిన లబ్ది ప్రజలకి వివరించి చైతన్య వంతులని చేసే బాధ్యత మీపై ఉందని తెలిపారు. మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి, మాజీ రూరల్ బ్యాంక్ అధ్యక్షులు మారెన్న, జెడ్పిటిసి పద్మావతి, ఎంపీపీ సంధ్య, మండల స్థానిక ప్రజా ప్రతినిధులు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

మరో వాహనాన్ని కారు వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కర్నూలు జిల్లా ప్యాపిలి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రమణ (53) ఆయన అల్లుడు పవన్ సాయి కుమార్ (28) తోపాటు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు నిర్ధారించారు. కారులో



ప్రయాణిస్తున్న ఎస్సై కుమార్తె అనూష స్వల్ప గాయాలతో బయటపడింది. ఇటీవలే వివాహం జరిపించిన వారి కుటుంబంలో అత్యంత విషాదం నెలకొనడంతో వారి కుటుంబ సభ్యులు పోలీసు అసోసియేషన్ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.



## ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సతీమణి ప్రచారం

నల్లమాడ, మేజర్ న్యూస్ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల ప్రచార పర్వం కార్య క్రమాన్ని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సతీమణి అపర్ణ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. బుధవారం మండలంలోని రెడ్డిపల్లి పంచాయతీ లోని నేరాల వంక తండా బాపనకుంట తదితర గ్రామాలలో ఎన్నికల్లో ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి మరో మారు గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. మొదటగా అభయాం జనేయ స్వామి, మారెమ్మ ఆలయాల్లో పూజల నిర్వహించిన అనంతరం ప్రచారం చేశారు. గడప గడపకు వెళ్లి ప్రజలను పలక రిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించా లని కోరారు. ప్రతి పక్ష పార్టీలు చెప్పే విషపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని.. మరో మరో శ్రీధర్ రెడ్డిని గెలిపిస్తే పుట్టపర్తి నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతి నిధులు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బూదేడు దళితవాడలో పర్యటించిన దంపెట్ల శివ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గార్లదిన్నె మండలం బూదేడు గ్రామ దళితవాడలలో ముక్కోటి అంబికా సేవా చారిట బుల్ ట్రస్ట్ అధినేత దంపెట్ల శివ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా దళిత కాలనీవాసులు దంపెట్ల శివకు తప్పెట్లు, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూదేడు గ్రామంలో దాదాపు 500 దళిత కుటుంబాలు ఉన్నాయని, వారి ఆహ్వానం మేరకు ఈరోజు గ్రామంలో పర్యటించానని తెలిపారు. దళితులతో ఆప్యాయంగా మాట్లాడి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నానని, అంతరించబోతున్న కలను ప్రోత్సహించడానికి తన వంతు కృషి చేస్తానని, ఉగాదిలోగా దళితులకు తప్పట్లు మంజూరు చేస్తానని శివ వారితో తెలిపారు. ట్రస్టు ద్వారా తన వంతు సాయం అన్ని విధాల అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వీరాంజి, ముఖ్య అతిథులుగా మహాజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సిద్ధార్థ బాబు, ట్రస్ట్ కోఆర్డినేటర్ రామాంజనేయులు,ట్రస్ట్ సభ్యులు తరుణ్ కుమార్,మధు,రమేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నేటి నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభం

### – మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి



పుట్టపర్తి మేజర్ న్యూస్: రాబోవు సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి గురువారం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నట్టు పుట్టపర్తి నియోజవర్గ సమన్వయకర్త పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం బుక్కపట్నం మండలంలోని గోపాలపురం గ్రామం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని, రానున్న ఎన్నికలలో తెలుగుదేశం జనసేన కూటమిని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. గురువారం ఉదయం ప్రారంభమయ్యే ఎన్నికల ప్రచారానికి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ఓటరు జాబితాలో తప్పులు సవరించండి

రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఫైనల్ ఓటర్ జాబితాలో తప్పులు లేకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిదీ ఉంటుందని అధికారులకు పొలిటికల్ పార్టీ లీడర్లకు తాసిల్దార్ చిట్టిబాబు సూచించారు తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం వివిధ రాజకీయ పార్టీ నాయకులతో పొలిటికల్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా పోలింగ్ బూతుల వారీగా వచ్చిన క్లైములు వాటి పరిష్కార ఎంతవరకు వచ్చాయి అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. క్లెయిమ్స్ పరిష్కారం పట్ల నిర్లక్ష్యంగా ఉంటే బిఎల్వోలు పూర్తి బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. బిఎల్ఓ లకు బిఎల్ఏలు సహకరించి డబుల్ ఓట్లు మరణించిన వారి ఓట్లు తొలగించాలని ఇంటి నెంబర్లు ఖాళీగా లేకుండా చూడాలని తెలిపారు ఒక డోర్ నెంబర్ లో 10 ఓట్లకు మించి ఉండేందుకు వీలు ఉండకూడదు అని చెప్పారు నిబంధనలకు అనుగుణంగా అందరూ కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం నాగార్జున పాల్గొన్నారు.



# దుగినేపల్లిలో ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

### – పాల్గొన్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుగినేపల్లి గ్రామంలో సీతారాముల నూతన ఆలయ నిర్మాణంతో పాటు శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్య క్రమాన్ని బుధ వారం గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహిం చారు. మూడు రోజులపాటు నూతన ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం బుధవారం విగ్రహ ప్రాణ ప్రతిష్ట తో పాటు కళా హరణ హోమం,కల సేదన, బలహరణ, పూర్ణా హుతి, కుంబాభిషేకం, స్వామివారికి ప్రత్యేక అలంకరణ మహా మంగళహారతి కార్య క్రమాలను ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టతో మూడు రోజులపాటు గ్రామంలో పండుగ వాతావరణం నెల కొంది. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు. కందికుంట రాక సందర్భంగా గ్రామ శివారులోని మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం కందికుంట వెంకట ప్రసాద్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. కందికుంట వెంకట ప్రసాద్ కు పూల మాలలు దృశ్యాలువులతో గ్రామస్తులు ఘనంగా సన్మానిం చారు. దుగినేపల్లి గ్రామంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల వారు సైతం అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు గ్రామస్తులు ప్రసాదాలతో పాటు భోజన వసతిని సైతం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, గ్రామస్తులు కే.నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీధర్ రెడ్డి, కే.భాస్కర్ రెడ్డి, టి.నరసిం హులు, నేసే. గోవర్ధన్, నేసే.జానకి రామ్, రామిరెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మి నారాయణరెడ్డి, జియాఉల్లా, గోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సిద్ధారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మేము చెప్పినట్టు గుడ్‌విల్ చెల్లించరా..?

**– దస్తావేజు దారులపై తీవ్ర ఒత్తిడి – వారి కార్యాలయాలు సీజ్**

**– నెలగడువు అడిగినా సీజ్ చేశారు – దస్తావేజుదారుల ఆవేదన**





**ధర్మవరం మేజర్ న్యూస్ :** మేము నిర్ణయించిన గుడ్ విల్ ను కొంతే చెల్లించారు. కార్యాలయాలు ఏర్పాటు చేసుకొని నెలలు కావస్తోంది. మిగతా డబ్బులు ఇవ్వలేదంటూ ఏకంగా మున్సిపల్ అధికారులు ఆ గదులన్నీ సీజ్ చేసి తమ కర్కశత్వాన్ని నిరూపించుకుం టున్నారు. ధర్మవరం లోని కాయగూరల మార్కెట్లోపై అంతస్తులో ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఏర్పాటుచేసింది. పక్కనే ఉన్న గదులన్నీ ప్రతి ఒక్కరు ఒక్కో గది గుడ్‌విల్ ఇచ్చి తప్పని సరిగా తీసుకోవాలని రైటర్ల మెడపై కత్తిపెట్టి డిమాండ్ చేశారు. అదే వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న రైటర్లకు దిక్కుతోచని రైటర్లు వారి ఒత్తిళ్లకు తలొగ్గి ఇష్టం లేక పోయిన గదులకు గుడ్‌విల్‌తో పాటు అధిక శాతంలో బాడుగ కూడా చెల్లించాల్సిన పరిస్థితి వారికి నెలకొంది. గదుల్లోకి చేరిన తరువాత రైటర్లకు రిజిస్ట్రేషన్ల వంటి కార్యకలాపాలు తగ్గడంతో వారి సంపాదన కూడా పూర్తిగా తగ్గిపోయింది. అయినప్పటికి ఒక్కో గదికి రూ. 9.50లక్ష గుడ్ విల్ చెల్లించాల్సిందేనంటూ డిమాండ్ చేయడంతో అందుకు అయిష్టంగానే ఒప్పుకున్న రైటర్లు ఇప్పటికే దాదాపు 50 శాతం అప్పోసప్పో చేసి గుడ్‌విల్ రూపంలో చెల్లించారు. అప్పటినుంచి ఆన్లైన్ సమస్య వల్ల రిజిస్ట్రేషన్లు నత్తనడకన సాగుతుండటంతోవారికి బాడుగ చెల్లిం చడానికే గగనంగా మారింది. ఇటువంటి తరుణంలో మున్సిపల్ అధికారులు ఒక్కసారిగా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి మిగిలిన గుడ్‌విల్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే ఒక నెల గడువుఇవ్వాలని కోరినప్పటికి అది పట్టిం చుకోకుండా ఒక్కసారిగా వారు తీసుకున్న 12 గదులను సీజ్‌చేశారు. దీంతో ఒక ప్రక్క దస్తావేజుదారులు మరో వైపు రిజిస్ట్రేషన్కోసం వచ్చిన సామాన్య ప్రజానీకం కూడా తీవ్ర ఇబ్బందులుపడే పరిస్థితి అక్కడ నెలకొంది. ప్రజల బాధ మీ బాధలు మాకేంటి మాకు కట్టాల్సిన డబ్బులు కట్టాలని భీష్మించడంతో రైటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా గదుల సీజ్ వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయన్న విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి. భవనాలు నిర్మించిన కాంట్రాక్టర్ మేలు కోసమే అటు ప్రజలను, ఇటు దస్తావేజు దారులను ఇబ్బందులుపెడుతున్నారన్న ఆపవాదు కూడాలేకపోలేదు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో



గార్లదిన్నె మేజర్ న్యూస్: అనంతపురం డీఈవో బి. వరలక్ష్మి బుధవారం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట గార్లదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడ రికార్డులో కంటే ఎక్కువగా బియ్యం నిల్వ ఉండటాన్ని గుర్తించి హెచ్ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ఎందుకు ఎక్కువ ఉన్నాయని మూడు రోజుల్లో రిపోర్ట్ పంపించాలని ఆదేశించారు. కట్టెల పొయ్యి మీద వంట ఎ చేస్తుండటంతో గ్యాస్ మీద చేయాలని ఆదేశించారు. టీచర్లతో సమావేశమై పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంచడానికి చర్యలు తీసుకోవాలని డీఈవో ఆదేశించారు. ప్రైమరీ స్కూల్ ను తనిఖీ చేశారు. అక్కడ రెండో తరగతి విద్యార్థి తో పుస్తకాలు చదివించారు. కిచెన్ షెడ్, వంట తయారు చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే అక్కడే ఉన్న ఏపి మోడల్ స్కూల్ ను తనిఖీ చేశారు. అక్కడ కిచెన్ షెడ్ బాగలేకపోవడం, వంట కూడా కట్టెల పొయ్యి మీద చేస్తుండటాన్ని డీఈవో గుర్తించి వెంటనే వంట చేసే స్థలాన్ని మార్చాలని, కట్టెల మీద కాకుండా గ్యాస్ మీద వంట చేయాలని ఎండిఎం వర్కర్క్, ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అలాగే టీచర్లతో సమావేశమై పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంచడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :
అనంతపురం నగరంలోని శ్రీ సాయిబాబా నేషనల్ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని తెలుగు శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులు తెలుగు తల్లి కూడలి వద్దకు చేరుకొని జై తెలుగు తల్లి మా తెలుగు తల్లికి మల్లెపూదండ అంటూ తెలుగు తల్లికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ నగరూరు రసూల్ మాట్లాడుతూ దేశభాషలలో తెలుగు లెస్స అని మన తెలుగు భాషను మనమే కాపాడుకోవాలని పరిపాలన అంత తెలుగులోనే జరగాలని డిగ్రీ స్థాయిలో జనరల్ తెలుగు ను నాలుగు సెమిస్టర్లలో ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అధ్యాపకులు డాక్టర్ ఎన్ ఓబిరెడ్డి మాట్లాడుతూ పక్క రాష్ట్రాలలో సాధారణ జనరల్ తెలుగును ఆరు సెమిస్టర్లలో ప్రవేశపెట్టడం జరిగిందని, రాష్ట్రంలో కూడా ఆరు సెమిస్టర్ లలో జనరల్ తెలుగును ప్రవేశపెట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకురాలు వి ఫిరోజా, విద్యార్థినిలు అంకిత సరిత జ్యోతిర్మయి అభి శివ సాంబ మునీశ్వర్ నవీన్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



# జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాలి

**- మంత్రి ఉషశ్రీ చరణ్**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలోని 16వ వార్డు వజ్రాల పేట జిఐసి కాలనీలో శిశు సంక్షేమ శాఖ మంత్రి పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త ఉష శ్రీ చరణ్ బుధవారం ఆత్మీయ పలకరింపులో భాగంగా మంత్రికు కాలనీవాసులు 16వ వార్డు కౌన్సిలర్ పుప్పం సుధాకర్ రెడ్డి పూలమాలతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఇంటింటికి పాంప్లెట్ ఇస్తూ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని ప్రజలతో పలకరిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కాలనీ ప్రజలను కోరారు. సూర్యోదయానికి ముందే పింఛన్లు ఇవ్వడం వేకువ జామునే ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ప్రజా ప్రతినిధులు రావడం జగనన్న పాలనలోనే సాధ్యం అని కాలనీలో పర్యటించిన మంత్రి ఉషశ్రీ చరణ్ అక్కడ అట్లు వేసుకుని జీవనం సాగిస్తున్న మహిళతో జగనన్న ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గురించి మంత్రి ఆరా తీయగా ఆ మహిళ తన అత్తగారికి పింఛన్ తన పిల్లలకు అమ్మబడి తనకు వైయస్సార్ చేయూత పథకాలు అందుతున్నాయని మేము జగన్మోహన్ రెడ్డి ని మర్చిపోమని జగన్ ప్రవేశపెట్టిన పథకాల వల్ల తన కుటుంబం సుభిక్షంగా ఉందని సంతోషం వ్యక్తపరిచారు. అనంతరం మంత్రి అట్లు వేస్తూ మీలాగే ఎంతోమంది అక్కా



చెల్లెమ్మలకు వైయస్సార్ చేయూత ఆసరా ద్వారా మన జగనన్న అండగా నిలబడి వారి కుటుంబాలలో వెలుగు నింపారని ఈ పథకాలు ఇలాగే కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, టౌన్ కన్వీనర్ నరసింహులు, ఎంపీపీ గీత రామ్మోహన్ రెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫరూక్, సీనియర్ నాయకులు జయశంకర్ రెడ్డి, కౌన్సిలర్ రామాంజనేయులు, రఘునాథ్ రెడ్డి, రాంపురం గోపాల్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, కొండల రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కవి సమ్మేళనం
# బ్రోచర్ విడుదల



**- సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ హరి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో "జలకవనం" (రాయలసీమ జిల్లాలో నీటి సమస్యలపై కవి సమ్మేళనం) బ్రోచర్ను సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ హరి, ధర్మవరం వర్గ కన్వీనర్ ఎం. వేణుగోపాలాచార్యులు- హిందీ టీచర్, లలితమ్మ- తెలుగు టీచర్, తులసి కుమారి- హిందీ టీచర్, ఇతర ఉపాధ్యాయులు నాగేంద్ర, శాంతి లింగం, పాఠశాల ఉపాధ్యాయులు బ్రోచర్ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ జల కవణంలో పాల్గొనే కవులు కళాకారులు సెల్ నెంబర్ లు 9491355200కు గాని 9440683009 కు సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ జల కవనం మార్చి మూడవ తేదీ పెనుకొండలోని గగన్ మహల్ లో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న కవులకు సర్టిఫికెట్స్ కూడా ఇవ్వబడును అని తెలిపారు. కవులు చదివిన కవితలతో సంకలనం తీసుకొని వస్తామని తెలిపారు. ముఖ్య అతిథులుగా సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు- కర్నూల్ కే మోహన్, ఎమ్మెల్సీ-డాక్టర్. ఎం. గేయానంద్, రాయలసీమ సాగు నీరు సాధన సమితి అధ్యక్షులు దశరథ రామిరెడ్డి, అడిషనల్ ఎస్పీ కడప సుధాకర్, జనప్రియ కవి ఏలూరి వెంకన్న- అనంతపురం, రాయలసీమ కథకులు చెట్లపల్లి చిదంబర్ రెడ్డి- హిందూపురం, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ కాలేజీ అండ్ మ్యూజియం. వి. రజిత- అనంతపురం, పెనుకొండ కళాకారులు కోగిర జయచంద్ర రెడ్డి పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా జల కవనం సమన్వయ కమిటీ ఉమ్మడి అనంతపురం జిల్లాల డాక్టర్. ఎం. ప్రగతి, ఉమ్మడి కర్నూలు జిల్లాల ఆవుల బసప్ప, ఉమ్మడి కడప జిల్లాల ప్రసాదు, ఉమ్మడి చిత్తూరు జిల్లాల ఓ. రమన కూడా పాల్గొంటారని తెలిపారు. కావున ఈ జలకవనం కార్యక్రమంలో కవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

**- ఆలయ అభివృద్ధి కమిటీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు సప్త దశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ అభివృద్ధి కమిటీ, శ్రీ గణపతి సచ్చిదానంద దత్తత జ్ఞానబోధ సభా ట్రస్ట్, అర్చకుల, భక్తాదులు, దాతలు నడుమ అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు భగవత్ ప్రార్థన, విశ్వకేశన ఆరాధన, రక్షాబంధనము, యాగశాల ప్రవేశము, దీపారాధన, అగ్ని ప్రతిష్ట తదితర కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి. తదుపరి మూడవరోజు స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు పుణ్యాహవాచనం, ద్వారా తోరణ ధ్వజ కుంభ పూజ, ఆరాధన, మూలమంత్ర, అష్ట బలిహరణ హోమాలు అర్చకులు సుదర్శన ఆచార్యులు, అనిల్ కుమార్ ఆచార్యులు, వారి శిష్య బృందం వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించారు. ఉదయం హంస వాహనం, రాత్రి హనుమంత వాహనంతో స్వామి వారిని పట్టణ పురవీధులలో ఊరేగించారు. అంశ వాహనం ముగిసిన తర్వాత శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ఉత్సవం వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ తిరుమల తిరుపతిలో నిర్వహించే పద్ధతిలో అర్చకులు నిర్వహించారు. అనంతరం భక్తాదులందరికి కూడా అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున కమిటీ వారు నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవ వేడుకలు కన్నుల పండుగగా భక్తాదులు, దాతలు, కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడంలో అందరూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హంస వాహన ఉభయ దాతలుగా బుగ్గా కొండమ్మ బుగ్గ పెద్దన్న, హనుమంత వాహన ఉభయదాతలుగా సికే.రత్న, సి కె.. గోవిందులు వ్యవహరించడం పట్ల కమిటీ వారు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి పేరిటన ప్రత్యేక పూజలతో పాటు వారిని ఘనంగా సత్కరించారు. అర్చకులు మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి పాంచ రాత్ర ఆగమ శాస్త్ర ప్రకారంగా అంగరంగ వైభవంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కమిటీ సభ్యులు మెటికల కుల్లాయప్ప, దత్త శివ, బిల్లే నాగప్ప, సాగా సురేష్, శంకర సంజీవులు, రంగా శీనా, గుద్దిటి రామాంజనేయులు, బాల, నాగేంద్ర, స్వామివారి వాలంటీర్స్, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

## డా. బిఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం నారనాగేపల్లి ఎస్సి కాలనీలో భారతదేశ రాజ్యాంగ నిర్మాత భారత రత్న దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో రొద్దం యం.పి.పి చంద్రశేఖర్ పాల్గొన్నారు. నారనాగేపల్లిలో ఎస్సి కాలనివాసులు ఎవ్వరితో చందాలు అడగకుండా సొంతంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం చాలా హర్షించదగ్గ విషయం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకోసం మనమందరం పాటుపడాలని వారు వ్రాసిన రాజ్యాంగం వల్ల మనకు రిజర్వేషన్లు కల్పించి మనజీవితాలకు వెలుగు నింపారని కొనియాడారు. . ఈ కార్యక్రమములో యంఆర్పియస్ రాష్ట్ర అధ్యక్షులు దండువీరయ్య, రొద్దం నరసింహులు, మడకశిర హనుమంతు, యాంగ్ ఇండియా వెంకటేసులు, పెనుకొండ డి.యస్.పి రొద్దం ఎస్సై, హైకోర్టు లాయర్ ప్రకాష్, గుద్దల నాగభూషణం, స్థానిక సర్పంచు నాగార్జున, యం.ఆర్.పి.యస్ రామకృష్ణ, దళిత నాయకులు గంగాధర్, కంబాలప్ప, చిన్నా, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



**రొద్దం, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని సత్య సాయి జిల్లా తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ సెల్ఫీ చాలెంజ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014లో తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే బి కే పార్థసారథి ఉన్నప్పుడు ఆయన నిర్ణయం మేరకు పెనుకొండ నుండి పావుగడ కర్ణాటక బార్డర్ వరకు 20కిలోమీటర్లు, 33 కోట్ల రూపాయల నిధులను వెచ్చించి తారు రోడ్డు వేయడం జరిగిందని అన్నారు. తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పుల్లప్ప చౌదరి, తెలుగు యువత ఉపేంద్ర చౌదరి ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం

**- వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి త్రివేణి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు విద్యార్థుల నడుమ ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. బి. త్రివేణి ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమం తెలుగు శాఖ విభాగాధిపతి షమీవుల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ త్రివేణి మాట్లాడుతూ ప్రతి ఏడాది ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం జరుగుతుందన్నారు. భాషలు సంస్కృతికి నిలయాలని, కాబట్టే భాషలు అంతరించి చిపోకుండా, మన భాషలను కాపాడుకోవాలని తెలిపారు. అప్పుడే ప్రాంతీయ అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు షమీవుల్లా, చిట్టెమ్మ, గోపాల్ నాయక్, కిరణ్ కుమార్, భువనేశ్వరి, పుష్పావతి, స్వామి, ఆనంద్, సరస్వతి లతోపాటు బోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠకుల సంఖ్యను పెంచాలి

**- జిల్లా కార్యదర్శి రమా**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గ్రంథాలయంలో పాఠకుల సంఖ్యను పెంచాలని గ్రంథాలయ జిల్లా కార్యదర్శి రమా పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాబు జగజీవన్ రామ్ నగర్ లోని శాఖ గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమాఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని రికార్డులు, పాఠకుల అటెండెన్స్, గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలు తదితర వాటిని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రంథాలయ అధికారి అంజలి సౌభాగ్యవతి, సిబ్బంది తో సమావేశం నిర్వహించి, ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికి తీసుకుంటున్న పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సత్యనారాయణ, శివమ్మ, రమణనాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా మేనేజ్మెంట్ దినోత్సవం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో మేనేజ్మెంట్ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా విద్యార్థులు, అధ్యాపకులు నడుమ ఘనంగా నిర్వహించుకున్నట్లు కరెస్పాండెంట్ చాంద్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం కరెస్పాండెంట్ చాంద్ భాషా, ప్రిన్సిపాల్ ఫణి కుమార్ మాట్లాడుతూ మేనేజ్మెంట్ యొక్క ఆవశ్యకతను, కంపెనీలలో మేనేజర్ యొక్క ప్రాముఖ్యతను, ఆవశ్యకతను గూర్చి తెలిపారు. విద్యార్థులు పరీక్షా సమయంలో సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో వారికి సూచించారు. మేనేజ్మెంట్ విద్యార్థులు మాట్లాడుతూ "ఫాదర్ ఆఫ్ మేనేజ్మెంట్- హెన్రీ ఫెయిల్" గురించి, ఆయన చెప్పిన 14 సూత్రాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ అధ్యాపకులు శ్రీనివాసులు, రేవతి, ఇతర అధ్యాపకులు, మేనేజ్మెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నల్లమాడ, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని చారుపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయు డు జి. నారాయణ స్వామి ఇటీవల అనా రోగ్యానికి గురై మృతి చెందారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యు లకు ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి అండగా ఉండటంతో పాటు ప్రభుత్వం నుంచి అందే సాయ సహకారాలు త్వరగా మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సున్నంపల్లిలో పర్యటించిన జనసేన నాయకులు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని సున్నం పల్లి పంచాయతీలో బుధవారం జనసేన పుట్టపర్తి సమన్వయ కర్త పత్తి చంద్రశేఖర్ పర్యటించారు. టీడీపీ జనసేన నాయకులను కలిసి రాబోయే ఎన్ని కల్లో జనసేన,టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని గెలిపిం చాలని కోరారు. గ్రామాల్లో ఉన్న ప్రజలతో మమేకమై పలు సమస్యలు గురించి అడిగి తెలుసు కున్నారు. వచ్చే ఎన్ని కల్లో ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుకు ప్రతి ఒక్క రూ కృషి చేయాల న్నారు. ఈ కార్యక్ర మంలో ఓడీసీ మండల అధ్యక్షులు మేకల ఈశ్వర్, ఉపాధ్యక్షులు ఆర్ఫ్ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శులు కొండబోయన, సతీష్, దివాకర్ రెడ్డి, శంకర్, గిరి, క్రిష్ట ,భార్గవ్, తదితరులు పాల్గొ న్నారు.

## సజావుగా ఓటరు వెరిఫికేషన్..



ధర్మవరం మేజర్ న్యూస్ : ధర్మవరం గాంధీనగర్‌లో బుధవారం ఓటర్ వెరిఫి కేషన్ భాగంగా 18వ వార్డ్ లో ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం సజావుగా నిర్వ హించారు. 185 బూత్ నందు పిఎల్ ఓ గణేష్ తో పాటు అవార్డు టిడిపి ఇన్చార్జ్ కత్తుల బాబ్జి ఇంటి ఇంటికి పోయి ఓటర్ వెరిఫికేషన్ పాల్గొన్నారు. కత్తుల 186వ బూత్ బూతు లెవెల్ ఆఫీసర్ శామీమ్ ఓటర్ వెరిఫికేషన్‌లో పాల్గొన్న బూతు లెవల్ అసిస్టెంట్ కవల నాగరాజు, సూర్య నారాయణ, 187 బూత్లో బూత్ లెవెల్ ఆఫీసర్ కొండ శిరీష మేడంతో ఓటర్ వెరిఫికేషన్ లో పాల్గొన్న బిఎల్ఏ పూజారి నిర్మల, కత్తుల సునీత, పాల్గొని ఓటర్ లిస్టులో తప్పులను సరిదిద్దే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సులు

కదిరి, మేజర్ న్యూస్ : అరుణాచలం పుణ్య క్షేత్రం నందు పౌర్ణమి సందర్భముగా గిరిప్ర దక్షిణ కొరకు కదిరి ప్రాంత భక్తాదుల కోరిక మేరకు శుక్రవారము నాడు ఉదయం 9.00 గంటలకు కదిరి బస్టాం డు నుండి ప్రత్యేక బస్సులు నడపబ డునని కదిరి డిపో ఇంచార్జ్ మేనేజర్ హరిత తెలిపారు. ఈ బస్సులు కాణిపాకం, కంచి, స్వర్ణదేవలయం లను కూడ భక్తాదు లకు చూపించబడును. ఈ బస్సులలో పెద్దల కు రూ.1020లి చార్జిగా వసూలు చేయబడును. ఆన్ లైన్ నెంబరు: 9052537054 ద్వారా కూడ టిక్కె ట్టును ఫోన్ పేద్వార కూడ బుక్ చేసుకోవ చ్చునని మేనేజరు తెలిపారు. కావున భక్తాదులు ఈ సదు పాయంను ఉపయో గించుకోవాలని అసిస్టెంట్ మేనేజరు హరిమోహన్ లు కోరారు.

## సీతారాముల విగ్రహ ప్రతిష్టకు విరాళం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండ లంలోని ఉబిచెర్ల పంచాయతీ గొర్ల వాండ్ల పల్లి గ్రామం లో నూతనంగా నిర్మించిన రామాల యంలో సీతారాముల విగ్రహ ప్రతిష్టకు వైఎస్ ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బు ల్ అహ్మద్ రూ.50 వేలు మంగళ వారం అందిం చగా విరాళం,వైసీపీ రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ 20 వేలువిరాళం అందజే శారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యు లు ఆయనను పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు బత్తల హరిప్ర సాద్, వైఎస్సార్సీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి ,జడ్పిటిసి విశ్వనాథ్ రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, సర్పంచ్ సమీవు ల్లా, ఎంపీటీసీ నరసిం హారెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ చంద్ర రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి మధుసూదన, తదిత రులు పాల్గొన్నారు.

## శ్రీ వడ్డిగెర నాగమ్మ దేవాలయం నిర్మాణానికి భూమిపూజ

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని కురు సాంగనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వడ్డిగెర నాగమ్మ దేవత ఆలయ నిర్మాణానికి బుధవారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్రం కొరటగె రే తాలూకా ఎలే రాంపురం గ్రామ మఠ పీఠాధిపతి హనుమంతనాథ స్వామీజీ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజలో పాల్గొన్నారు. నాగమ్మ దేవత భక్తులు అయిన కురుసాంగనపల్లి, అగళి గ్రామాలకు చెందిన భక్తులు ఈ దేవాలయాన్ని నిర్మించనున్నట్లు వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్ర, సర్పంచులు కృష్ణప్ప, నటరాజ్, ఎంపీటీసీ సతీష్, నాగరాజు,గంట నాగరాజు, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతి పూజ

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శీతిరెడ్డి పల్లె సమీపం లోని ప్రభుత్వ జూని యర్ కళాశాల బుధ వారం ఘనంగా సర స్వతి పూజ నిర్వహిం చారు. తొలుత విద్యా ర్థులు, అధ్యాపకులతో కలిసి భక్తి శ్రద్ధలతో సర స్వతీ పూజా, సినీయర్ విద్యార్థులకు ఫేర్వెల్ డే ఘనంగా చేశారు. ప్రిన్సిపాల్ ప్రభాకర్ అధ్యక్షతన ఆధ్యా పకుల మార్గదర్శకంలో కార్యక్రమాలు ఆద్యం తం ఆహ్లాదంగా జరిగా యి. ప్రిన్సిపాల్ ప్రభా కర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడు తూ ఒకప్పుడు నాట కలు, సినిమాల పిచ్చి తో విద్యార్థులు సరిగా చదివే వారు కానీ విమర్శలు చేసేవారు. నేడు మొబైల్ చూసి చదువులను నిర్లక్ష్యం చేస్తూ ఉన్నారు అని విమర్శలు వస్తు న్నాయి. కానీ విద్యార్థు లు మారుతున్న కాలానికీ అనుగుణంగా సంకేతిక పరిజ్ఞానాన్ని చక్కగా వినియోగం చేసుకుంటూ నేటి పోటి ప్రపంచంలో ఛాలెంజ్‌గా నిలవాలని కోరారు.సభ్యత,సంస్కారం, సంస్కృతి , వినయ విధేయతలతో కూడిన విద్య వెలుగును ఇస్తుంది. సమాజంలో నేటి విద్యార్థులు వారి



తల్లిదండ్రుల మనస్సులాను గాయం చేస్తూ ఉన్నారు అని అధ్యాపకులు ఆవేదనను వ్యక్తం చేశారు. జూనియర్ విద్యార్థులు సినియర్ విద్యార్థులు ఆత్మీయంగా ఆహ్వానం పలుకుతూ జ్ఞాపికలు అందించి తమ స్నేహం పదిలంగా వెలుగుతో ఉజ్వలంగా ఉండాలని కోరారు. అనంతరం ఆట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్ర మంలో అధ్యాపకులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మడకశిరను అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదే!

**– మడకశిర నియోజకవర్గ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామి**

**రొళ్ల, మేజర్ న్యూస్:** మడకశిర నియోజకవర్గంలో అన్ని వర్గాలుగా అభివృద్ధి చేసిన ఘనత మాజీ సీఎం చంద్రబాబు నాయుడుదే అని పేర్కొన్నారు. బుధవారం రొళ్ళ మండలంలో తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి ని సెల్ఫ్ ఛాలెంజ్ ద్వారా వివరించారు. ముఖ్యంగా మూడు బాలురు, మూడు బాలికల గురుకుల పాఠశాలలు, మూడు జూనియర్ కళాశాలలు కోడికొండ చెక్ పోస్ట్ నుండి సిరా వరకు హైవే రింగ్ రోడ్డు, 100 పడకల ఆసుపత్రి, హంద్రీ నీవా ద్వార కృష్ణ జలాలును మడకశిర కు తీసుకు వచ్చిన ఘనత , సీసీ రోడ్లు, ఇలా నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి పనులు చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు తో పాటు మడకశిర నియోజకవర్గ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామిదే అని చెప్పవచ్చున్నారు. రొళ్ళ మండలంలో అంబేద్కర్ గురుకుల పాఠశాల వద్ద ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామ గ్రామాన పాఠశాలలు, ప్రతి ఏడు కిలోమీటర్లకు చొప్పున ఉన్నత పాఠశాలలు ఘనత తెలుగుదేశం పార్టీది ప్రభుత్వానిదని కొనియాడారు, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని తీసుకువచ్చి పేదల



పిల్లలు లక్షలు జీతాలు తీసుకువచ్చే విధంగా తీర్చిదిద్దిన గొప్ప నాయకుడు చంద్రబాబు అన్నారు. దేశ విదేశాల్లో ఆంధ్రప్రదేశ్ కీర్తిని పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,మండల కన్వీనర్ దాసిరెడ్డి,ప్రధాన కార్యదర్శి వీరన్న, జిల్లా కురువ సాధికార కన్వీన గోవిందప్ప, జిల్లా ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు మంజునాథ్, ఆర్టిఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలపరచండి

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలం ఎం రాయపురం గ్రామపంచాయతీలో మళ్లీ మన మడకశిర కార్యక్రమంలో భాగంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్వీనర్ గౌడప్ప ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ని బలపరుస్తూ అభ్యర్థి సుధాకర్ విజయం కోసం హస్తం గుర్తుకు ఓటు వేయవలసినదిగా కోరారు. ప్రార్థిస్తూ ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమంతరాయ నాయకులు మంజునాథ్ రాజన్న చర్లపల్లి రెడ్డి మాజీ డీలర్ రంగనాథ్ ఎంసీ నాగేంద్ర ప్ప సోమగట్ట తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు



## 24న మెట్టబండ ఆంజనేయస్వామి బ్రహ్మ రథోత్సవం..

మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర పట్టణంలో సమీపంలో వెలసిన మెట్టబండ ఆంజనేయస్వామి బ్రహ్మ రథోత్సవం శనివారం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. మాఘ పౌర్ణమి పురస్కరించుకొని శనివారం ఉదయం 7 గంటల నుండి స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఉదయం 10 గంటలకు సత్యనారాయణ స్వామి వ్రతం, విశ్వ కేశన ఆరాధన, వాసుదేవ పుణ్యాహ వాచనము, కలశారాధన రతంగ హెూమం, రథ సంప్రోక్షణ, పూర్ణాహుతి అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో ఆలయ ప్రదక్షణ అనంతరం బ్రహ్మ రథోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. 23వ తేదీ శుక్రవారం సాయంత్రం ఆలయ ఆవరణంలో సీతారాముల కళ్యాణం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# ప్రజాపోరు యాత్రకు బయలుదేరిన నాయకులు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : భారతీ య జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబా టి పురందరేశ్వరి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ సహకారంతో ఓడిసి, అమడగూరు మండలాలు చెందిన బిజెపి నాయ కులు నల్లమాడ మండలం చారుపల్లి లో జరిగే ప్రజా పోరు యాత్రకు బుధవారం బయలుదేరారు. ఈ సందర్భంగా ఓడిసి మండల అధ్యక్షులు రంగారెడ్డి మాట్లా డుతూ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాల పట్ల ప్రజలకు క్షేత్రస్థాయిలో తెలియ జేయడానికి తమ పార్టీ ప్రజా పోరు యాత్ర చేపట్టిందని, ఈ కార్య క్రమాన్ని జయప్రదం చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. అదేవి ధంగా సంస్థాగత స్థాయిలో బిజెపిని బలోపే తం చేసి రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో తమ



పార్టీ అధికారంలోకి రావడానికి ఈ రాష్ట్ర ప్రజలు సహక రించాలని ఆయన పేర్కొన్నా రు. ప్రజాపోరు యాత్ర ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపడు తున్న ప్రజా వ్యతిరేక విధా నాలు ప్రజలకు తెలిపి అవగాహన కల్పిస్తామ న్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాలన లో అందరూ సమా నంగా ఉన్నారని, అం దుకు మరొక మారు ఆయనను ప్రధాని నీ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసులు, ఆమడ గూరు మండల అధ క్షులు సురేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్య క్షులు వేమ నారాయ ణతో పాటు గంగులప్ప, రామచంద్ర, శ్రీని వాసు లు, వెంకటేష్, నాగప్పు, దేవేంద్ర తదితరులు ఉన్నారు.

### పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన జగనన్నను

# మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం

- రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి
- సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు
- శింగనమల వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు
- పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త శంకర్ నారాయణ,
- జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య





గార్లదిన్నె మేజర్ న్యూస్ : వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కోసం ఎదురు చూడకుండా, ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగకుండా నేరుగా ఇంటి దగ్గరకే సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తూ, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు అన్నారు. గార్లదిన్నె మండలం కల్లూరు దగ్గర ఉన్న వై . యల్. ఆర్. ఫంక్షన్ హాల్ నందు వై. యస్.ఆర్. ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సాంబశివారెడ్డి, ఎం. వీరాంజనేయులు, శంకర్ నారాయణ,బోయ గిరిజమ్మ, పైలా నరసింహయ్య పాల్గొన్నారు. మండలంలో ఆసరా ద్వారా 7.65 కోట్ల రూపాయలు నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేశారు. ఇప్పటి వరకు నాలుగు విడతల్లో 929 సంఘాలకు దాదాపు రూ.30.61 కోట్ల రూపాయలు వైయస్సార్ ఆసరా క్రింద లబ్ధిని చేరుర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2014 లో చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. నాడు టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిన మేలును నేడు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో చేసిన మేలును మహిళలు బేరీజు వేసుకోవాలన్నారు. పేదలకు, పెత్తందారులకు జరుగుతున్న ఈ యుద్ధంలో ప్రజల పక్షాన నిలిచిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన సామాన్య కార్యకర్త ఎం.వీరాంజనేయులును ముఖ్యమంత్రి వైస్ జగనన్న గుర్తించి సమన్వయకర్తగా నియమించారని మీ ఆశీస్సులతో రానున్న ఎన్నికలలో మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొని మహిళలకు బాసటగా నిలిచిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటామని మహిళా సంఘాల సభ్యులు తెలిపారు. వలంటీర్ల వల్లే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయని సాంబ శివారెడ్డి, వీరాంజనేయులు అన్నారు. మండల పరిధిలో ఉన్న వై.యల్. ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన వలంటీర్ల సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వలంటీర్ కె. వన్నూరప్ప (బూదేడు) సేవా వజ్ర, సి. రామాంజనేయులు(గార్లదిన్నె-2 ) కె. మధుబాబు(కల్లూరు-3), కె. అనూరాధ (కమలాపురం), యస్. రిజ్వానా బేగం(మార్తాడు), వై. శివ(సిరివరం) లకు సేవా రత్న, 324 మందికి సేవా మిత్ర పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కరోనా కష్టకాలంలో వలంటీర్ల ప్రాణాలను లెక్కచేయకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల ఇంటి దగ్గరకు అందించిన విషయం గుర్తు చేశారు. సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్ల హను నియమించి ప్రజలకు సంక్షేమ పథకాలు ఇస్తున్న జగనన్నని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నరేందర్ రెడ్డి ఎంపీపీ వెంకట్ నారాయణ , మాజీ ఎంపీపీ తరిమెల ప్రదీప్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బచ్చలన్న, కురబ రామచంద్ర, కొంచెం రామ్మోహన్ రెడ్డి, బృందావనం రామాంజనేయులు మండల అధికారులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాలు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## షార్ట్ సర్క్యూట్‌తో అరటి తోట దగ్ధం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని ఉరవకొండ నియోజకవర్గం పరిధి లో బెలుగుప్ప మండ లం వెంకటాద్రి పల్లి గ్రామంలో బుధ వారం తెల్లవారు జా మున జరిగిన విద్యుత్ ప్రమాదం కారణంగా అరటి తోట దగ్ధమైనం ది. ఈ సంఘటనకు సంబంధించి బాధితులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన విజయలక్ష్మి తొమ్మిది ఎకరాల పొలంలో అరటి తోటను సాగు చేస్తున్నా రు. బుధవారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా తోటలోని అరటి గెలలకు నిప్పంటుకొని పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రూ. 10.50 లక్షల నష్టం వాటిల్లిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని దీంతో తీవ్ర నష్టపోయా మంటూ వారు వాపోయారు. ఈ ప్రమాదం లో 6000 మొక్కలు పైగా అగ్నికి ఆహుతి అయ్యాయని వారు వాపోయారు. పూర్తిగా నష్టం వాటిల్లడంతో తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతు న్నారు. ఈ సంఘటనకు సంబంధించి ప్రభుత్వ అధికారులకు సమాచారం అందించినట్లు వారు వెల్లడిం చారు.



# వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు



కదిరి, మేజర్ న్యూస్ : అయోధ్య సీతారామ కళ్యాణోత్సవంను బుధవారం కదిరి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో వేద పండి తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. గత 20 రోజులుగా కదిరి సేవా భారతి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణోత్సవం పై కదిరి డివిజన్ వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రము ఖులు చాగంటి కోటేశ్వరరావు, తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ధర్మారెడ్డి, దక్షిణాది రాష్ట్రాల ఆర్ఎస్ఎస్ ప్రముఖ భరత్ కుమార్, ఆర్ఎస్ఎస్ ప్రముఖ కేశవ్ జి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువ ర్ధన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. వేలాదిగా తరలివచ్చి న భక్తుల మధ్య శ్రీ సీతారాముల కల్యాణో త్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిం చారు. స్వామి వారి కల్యాణోత్సవం సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు భక్తులకు శ్రీరాముడి సీతాదేవిల వివాహ మహొత్స వంపై భక్తులకు వివరించారు. ప్రాంతంలోని ఆర్ఎస్ ఎస్, సేవా భారతి ఆధ్వర్యంలో స్వామి వారు కళ్యాణం మహొత్సవం నిర్వ హించడం.. ఈ ప్రాంతంలో ని ప్రజలు రైతులు సుఖసం తోషాలు పాడిపం టలతో గడుపుతారని, స్వామివారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై మెండుగా ఉంటాయని పేర్కొన్నారు. చాగంటి కోటేశ్వరరావు ప్రవచ నాలు భక్తులను విశే షంగా ఆకట్టు కున్నా యి. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సేవా భారతి సభ్యులు విస్తృ తంగా ఏర్పాట్లు కల్పించడం జరిగింది. భక్తుల కోసం ప్రత్యే కంగా గ్యాలరీలు ఏర్పా టు చేసి స్వామి వారి కళ్యాణోత్సవం తిలకించడానికి అన్ని చర్యలు తీసుకు న్నారు. నాలుగు గంటల పాటు భక్తులు కదలకుండా కూర్చుని స్వామివారి కళ్యాణ మహొత్సవం ను తిలకిం చారు. కదిరి డిఎస్పి శ్రీలత ఆధ్వర్యంలో పట్టణ సీఐ పుల్లయ్య పర్యవేక్షణలో ప్రత్యేక చర్యలు చేపట్టి ట్రాఫిక్ సమస్య లేకుండా వాహన రాకపోకలు కొనసాగించడంతోపాటు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమం లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్, కదిరి సేవా భారతి అధ్యక్షులు చెన్నారా యశెట్టి, కుమార్ రెడ్డి, తలు పుల గంగాధర్, ఉత్తమ రెడ్డి, సురేష్, డిఎల్ ఆంజనేయులు, కుంచపు జనార్ధన్, సేవా భారతి సభ్యులు, స్వచ్ఛంద వాలంటీర్లు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# టిడిపిని గెలిపించండి.. భవిష్యత్తుకు పునాది వేయండి

**-మండలంలో టిడిపి ఇంటింట ప్రచారం**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి మంచి భవిష్యత్తుకు పునాదులు వేయాలని పునాదులు వేయాలని టీడీపీ మండల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని గొట్లూరూ పంచాయతీ మల్కాపురం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భారీ ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సెక్స్ పథకాలను వివరించి ప్రజలను చైతన్యవంతులు చేయడంలో నాయకులు సక్సెస్ అవుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, మాజీ కన్వీనర్ గోట్లూరూ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి భీమినేని విజయసారథి చౌదరి, ఉపాధ్యక్షులు చిగిచెర్ల రాఘవరెడ్డి, విజయ్ చౌదరి, అమర సుధాకర్, కంబగిరి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొట్లూర శ్రీనివాసులు, లక్ష్మన్నలు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలు విసిగివేసారి పోతున్నారన్నారు. టిడిపి ప్రభుత్వాన్ని ఆదరించేందుకు ఎప్పుడెప్పుడు ఓటు చేతులకు వస్తుందా అన్న ఆత్రుతతో జనం ఎదురుచూస్తున్నారని వారి పేర్కొన్నారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటున్నాయన్నారు. చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయనే నిర్ణయానికి రాష్ట్ర ప్రజలందరూ వచ్చారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని అఖండ మెజారిటీతో గెలిపించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నిత్యవసర సరుకులు కాకుండా అన్నింట ధరలు పెరిగి సామాన్యుడు బతకలేని పరిస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. ఇటువంటి తరుణంలో అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు వంటి వారే ఆంధ్రప్రదేశ్ శ్రేయోభివృద్ధికి సరైన వ్యక్తిని భావిస్తున్నారన్నారు.

## చేనేతల ఆత్మహత్యలకు వైసీపీ విధానాలే కారణం

**-ఆత్మహత్య లేని ధర్మవరాన్ని తీసుకురావడమే టిడిపి ధ్యేయం**



**ధర్మవరం మేజర్ న్యూస్** చేనేతల ఆత్మహత్యలకు వైసీపీ అసమర్థ విదానాలే కారణమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమతంకాటమయ్య, పట్టణ అధ్యక్షుడు పరిశే సుధాకర్లు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో 11వ వార్డులో నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు పట్టణప్రచార కమిటి ఆధ్వర్యంలో బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ..టీడీపీ హయాంలో చేనేతలకు అనేక సంక్షేమపథకాలు అమలు చేసిందన్నారు. కార్మికులకు రుణమాఫీ, ఆదరణ పథకంకింద చేనేతలకు పనిముట్లు అందించడం, బీసీ కార్పోరేషన్ ద్వారా చేనేత కార్మికులకు విరివిగా రుణాలు అందజేసి ఆర్థికంగా చేనేత వ్యవస్థను ప్రోత్సహించడం, ముడిపట్టుపై సబ్సిడీ అం దించడం తదితర కార్యక్రమాలన్నీ చేనేతలకు చేయూత ఇచ్చినఘనత టీడీపీదేనన్నారు.కావున వచ్చే ఎన్నికలలో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భీమనేని ప్రసాదనాయుడు, శీలామూర్తి, రాళ్లపల్లిషరీప్, కత్తుల బాబ్జి, జిలకరశీన, గోసల శ్రీరాములు, అత్తర్ రహీంబాషా, మాధవరెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

**-అంబేద్కర్ నగర్‌లో మురుగు నీటి వ్యవస్థను పరిశీలించిన జనసేన తెదేపా నాయకులు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక అంబేద్కర్ నగర్ తొమ్మిదవ వార్డులో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని వెంటనే రోడ్డు రోడ్డు మరమ్మతు పనులు చేసి డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని జనసేన ఉరవకొండ ఇన్చార్జి గౌతమ్ కుమార్, తెదేపా నాయకులు, వార్డు సభ్యులు రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనసేన, తెదేపా ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ నగర్ కు వెళ్లి అక్కడ నెలకొన్న మురుగు వ్యవస్థను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్, వార్డు సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ కాలనీలో సిసి రోడ్లు గుంతల మయంగా తయారయ్యాయని గుర్తు చేశారు. అనంతరం స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ కు సమస్యను విన్నవించారు. అంబేద్కర్ కాలనీలో వెంటనే సిసి రోడ్లు వేయించి, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని కోరారు. సంబంధం వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ జనసేన పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, తెదేపా నాయకులు గోపాల్, రవి వర్మ, జనసేన నాయకులు రాజేష్, రమేష్, మణీ కుమార్, మల్లేష్ గౌడ్, ధనుంజయ, బీమా, బోగేష్, అభిరామ్, కుమార్, చరణ్, అనిల్ కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఈనాడు కార్యాలయం పై దాడి అనాగరిక చర్య

**-నిందితులను కఠినంగా శిక్షించాలని తెదేపా డిమాండ్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటున్న పాత్రికేయుల పైన, ఈనాడు కార్యాలయం పైన వైకాపా శ్రేణులు దాడి చేయడం అనాగరిక, హేయమైన చర్య అని తెదేపా పట్టణ అధ్యక్షులు రామాంజనేయులు, ప్యారం కేశవానంద, వార్డు సభ్యుల రామాంజనేయులు, మైనార్టీ నాయకులు రహంతుల్లా విమర్శించారు. తెదేపా ఆధ్వర్యంలో కర్నూలులో ఈనాడు కార్యాలయం పై వైకాపా మూకల దాడిని ఖండిస్తూ వారు బుధవారం స్థానిక గడియార స్తంభం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియాపై వైకాపా గుండాలు దాడులకు తెగబడటం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. పత్రికా కార్యాలయాలు, పాత్రికేయులపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యంపై చేసినట్లే, రాళ్లు, కర్రలతో ఈనాడు కార్యాలయం అద్దాలు ధ్వంసం చేయడం వైకాపా ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ముఖ్యమంత్రి జగన్ తన అనుచర రౌడీ మూకలను రెచ్చగొట్టి మీడియా, ప్రతిపక్ష పార్టీ నాయకులపై దాడులను ప్రేరేపిస్తున్నారని నాయకులు ధ్వజమెత్తారు. ఈనాడు కార్యాలయం పై దాడిని తీవ్రమైన చర్యగా పరిగణించారు. జగన్ 58 నెలల పాలనలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో వైకాపాలు చిత్తుచిత్తుగా ఓడించి ఇంటికి సాగనంపాలని రాష్ట్ర ప్రజలకు తెదేపా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఇంద్రావతి వెంకటేష్, నర్రా కేశన్న, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, మాజీ ఎంపీటీసీ సుంకన్న, శంకర్ సుదర్శన్, ఈడుగ వేణు గౌడ్, ప్యారం భరత్, నిమ్మల ప్రసాద్, ఈడిగ విశ్వనాథ్, ముక్కర బాలచంద్ర, పల్లా హరినాథ్, బి గోపాల్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# వివాదాస్పదంగా మారుతున్న కుంట ఆక్రమణలు

**-మాకు అన్ని అనుమతులు ఉన్నాయంటూ బాధితులు**



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలో రోజురోజుకు ఆక్రమణలకు పంచాయతీ స్థలాలు గురవుతున్నాయి. వీటిని అధికారులు ఏ మటుకు పట్టించుకోకపోవడంతో ప్రజలే స్వచ్ఛందంగా రోడ్డుపైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇదే ఇలా ఉండగా కొత్తగా యాడికి మండల కేంద్రంలోని నడిబొడ్డున గంగమ్మ గుడి వెనకాల స్థలం ఆక్రమణకు గురైందని గంగమ్మ దేవాలయం సంబంధించిన నిర్వాహకులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి అక్కడ ఏర్పాటు చేసిన బంకులను తొలగించారు. వీటికి సంబంధించి వివరాల్లోకి వెళితే కుంట వద్ద ఉన్న గంగమ్మ దేవాలయం సంబంధించి స్థలం ఉండగా ఒక వ్యక్తి నాది అంటూ నాకు అన్ని అనుమతులు ఉన్నాయంటూ ఒక పెద్ద బంకును ఏర్పాటు చేసి వాటిని కూడా సిద్ధపడ్డాడు. దీంతో యాదవ కులానికి చెందిన వారంతా మంగళవారం ఏర్పాటు చేసిన వాటిని తొలగించి చేశారు. దీంతో బాధితుడు పూర్వం మా అత్తకు సంబంధించిన ఆస్తిని అది నాకు చెందుతుందని అందుకే నేను బంకులు ఏర్పాటు చేస్తున్నానంటూ పోలీసులు ఆచరించాడు. అయితే గంగమ్మ గుడి కి సంబంధించిన వారంతా నీకు ఏమైనా ఉంటే తెచ్చుకో ప్రస్తుతం ఏమైతే ఈ బంకులు తొలగిస్తున్నామంటూ వారు ముక్తకంఠంతో అన్నారు. అంతేకాక వీటికి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేవని ప్రస్తుతం వాటికి మేము అనుమతులు ఇవ్వలేదని వారు మధ్యలో ఇలాంటి పుట్టించుకున్నారని పంచాయతీ కార్యదర్శి ఏరి స్వామి తెలిపారు. ముఖ్యంగా ఈ స్థలం వివాదాస్పదంగా మారుతుందని పలువురు ఆరోపించారు. వీటిని పంచాయితీ అధికారులు తొలిత ఎందుకు అనుమతులు ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. పంచాయతీ వివరణ కోరగా మేము అనుమతులు ఇవ్వలేదని వారు ఈ మధ్యకాలంలో అనుమతులు పుట్టించుకున్నారని గంగమ్మ దేవాలయానికి స్థలం వదిలిపెట్టి నిర్మాణాలు చేసుకోమన్నామని తెలిపారు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్లో పంచాయతీ జరుగుతుందని యువ తెలిపారు. ప్రజలు మాత్రం మండల కేంద్రంలో విలువైన స్థలాలు ఆక్రమణలకు గురవుతున్న పంచాయతి అధికారులు పట్టించుకోవడంలేదని చివరికి వివాదాస్పదంగా మారుతుంటేనే తప్ప వాటిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రజల ఆరోపిస్తున్నారు. ఇది ఏమైనా కుంటలో ఆక్రమణకు గురైన స్థలం పంచాయతీ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని తెలుస్తుంది.

## బిందు సేద్యం యూనిట్లు పరిశీలన



**రొళ్ల, మేజర్ న్యూస్ :** ఏ.పీ.ఎం.ఐ.పి/హార్టికల్చర్ డిపార్ట్మెంట్ , ప్రభుత్వ రాయితీ ద్వారా రైతులకు పంపిణీ చేసిన డ్రిప్పు యూనిట్లను తనిఖీ చేయడం జరిగినది. ఇందులో భాగంగా రైతులు బంద్రేపల్లి భాగ్యమ్మ, ఆర్.ఎన్. రామప్ప, బి.జీ హళ్లి రామ చంద్రప్ప ,హనుమం తన పల్లి రత్నమ్మ,బాజయ్య పాలెం హనుమేష్,రత్నగిరి ఆర్.నాగప్ప తదితర రైతుల పొలాల్లో డ్రిప్పు పరికరాలు బిగించిన పంట పొలాల సందర్శించి వారికి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా రైతులు డ్రిప్పు తీసుకున్న తర్వాత వాటిని ఎలా మెయింటెనెన్స్ చేసుకోవాలి అనే విషయాలు వాళ్ళకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఇందులో భాగంగా ఆసిడ్ ట్రీట్మెంట్ ఫర్టిగేషన్, సిస్టమ్ మెయిన్టెనెన్స్ ప్రభుత్వ రాయితీలు, మొదలగు వివరాలు వారికి తెలియ జేశారు.ఇంతవరకు, నియోజకవర్గంలో దాదాపు 2022-23,23-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి దాదాపుగా 1100 హెక్టా ర్లకుడ్రిప్పు మరియు స్ప్రింక్లర్స్ ఇరిగేషన్ సౌకర్యం, ప్రభుత్వ రాయితీతో, రైతులకు సప్లై చేసి ఇన్స్టలేషన్ చేయించి,తర్వాత ఆ యూనిట్లను ఎలా మెయింటైన్ చేసుకోవాలి అనే విషయాలపై క్షేత్రస్థాయిలో శిక్షణా కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామన్నారు.

## కేఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
# మాతృభాషా దినోత్సవం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగర శివారులోని కెఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి శంకరయ్య ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ భాషలలో తెలుగు స్థానం గురించి వివరించారు. తెలుగు మీడియంలో చదువుకున్న వారు ఎలా విజయం సాధిస్తారో ఉదాహరణ పూర్వకంగా వివరించారు. ముఖ్యఅతిథిగా విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు, తెలుగు భాషా సంరక్షణ సమితి అధ్యక్షులు బి. నారాయణ తెలుగు భాష ప్రాచీనతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపన్యాసకులు పర్వీన్, హిందీ అధ్యాపకులు డాక్టర్ ఆశావాది శంశాక్ మౌళి, సాంస్కృతిక ఉపన్యాసకులు డాక్టర్ కేవీ శర్మ మాతృభాష ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.



# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**– సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి**

**– డ్వాక్రా రుణాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సీసీపై సర్పంచుల ఆగ్రహం**

**అమడగూరు, మేజర్ న్యూస్ :**
వేసవికాలం సమీపి స్తుండడంతో గ్రామాలలో తాగునీటి సమ స్య తలెత్తకుండా చూడాలని ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వేసవి కాలం సమీపిస్తుండడంతో గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టాలని ఎంపీపీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సమావేశంలో సర్పంచులు శ్రీధర్ రెడ్డి, షబ్బీర్, మోహన్ రెడ్డి, శంకరలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంక్షేమానికి డ్వాక్రా సంఘాల ద్వా రా పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేస్తుందని, అయితే మండల వెలుగు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు రుణాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వెలుగు సిబ్బందిపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కసముద్రం గ్రామంలో డ్వాక్రా సంఘాల సభ్యులకు ప్రభు త్వం ఇచ్చే పావలా వడ్డీ రుణాలు మంజూ రు చేయడంలో వెలుగు సిసి రత్నమయ్య నిర్లక్ష్యంగా వివరిస్తు న్నారని ఆయన పై చర్యలు తీసుకోవాలని పలువురు సర్పంచులు సర్వసభ్య సమావేశంలో నిలదీశారు. ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుంటే మండలంలో వెలుగు సిసి రత్న మయ్య ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచే స్తున్నారని వారు వెలు గు సిబ్బందిపై విరు చుకుపడ్డారు.



అయితే ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి కల్పించుకొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలు ప్రజలకు అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అలాంటి వారిపై చర్య లు తప్పవన్నారు. వివిధ మండల శాఖల అధికారులు గత మూడు నెలల్లో జరిగిన అభివృద్ధి పై చదివి వినిపించారు. వైద్యా ధికారిని అపర్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి వద్దకే ఆరోగ్యం అందించా లని ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిందని ఈ కార్యక్రమం మండ లంలో రెండు దశలలో విజయవంతంగా పూర్తి చేసామన్నారు. అలాగే మార్చి మూడో తేదీ నుంచి ఐదో తేదీ వరకు పల్స్ పోలియో కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ట్రాన్స్ కో ఏఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభు త్వం రైతులకు నాణ్య మైన విద్యుత్ అందిం చాలని ఉద్దేశంతో గృహాలకు, వ్యవసాయ మోటార్లకు ప్రత్యేకంగా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయనున్న ట్లు ఆయన తెలిపారు. దాంతో లో వోల్టేజ్ సమస్య తో పాటు వ్యవసాయ మోటార్ల కు 9 గంటల విద్యుత్ సరఫరా చేయనున్న ట్లు ఆయన పేర్కొ న్నారు. ఏపీఎం గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అక్క చెల్లెల సంక్షేమం కోసం డ్వాక్రా రుణాలను పూర్తిగా మాఫీ చేసిందని మండలంలో నాలుగో విడతలకు కలిసి దాదాపు 12 కోట్లు అక్క చెల్లెమ్మల ఖాతాలో జమ చేసిందన్నారు. తహసిల్దార్ రామనాథ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు భూ సమస్యల పరిష్కరించేందుకు సమగ్ర భూ సర్వే చేపట్టిందని ఇప్పటికే మండలంలో తొమ్మిది రెవెన్యూ గ్రామాల్లో భూ సమగ్ర సర్వే పూర్తి చేసామన్నారు. మిగిలిన గ్రామాల్లో త్వరలో పూర్తి చేస్తామని రైతులకు కూడా భూ సమగ్ర సర్వేకు సహకరించాలన్నారు. ఈ కార్య క్రమంలో ఏవో భాగ్యలక్ష్మి, సర్పంచులు ప్రకాష్ రెడ్డి, ఎంపీటీసీ లు సురేందర్ రెడ్డి, శ్రీరాములు, పెద్దపయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి, ఆర్ఐ ఈశ్వరయ్య, పిఆర్ జెఈ గుప్తా, ఆర్డబ్ల్యూఎస్ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, పంచా యతీ కార్యదర్శులు, సచివాల సిబ్బంది, మండలంలోని వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# జనసేన జయభేరికి విశేష ఆదరణ

**– టిసి వరుణ్ కు హారతులు పట్టిన మహిళలు – జనసేన ,తెలుగుదేశం పార్టీలను ఆదరించాలని ప్రజలకు పిలుపు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టిసి వరుణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనసేన జయభేరికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. బుధవారం రుద్రంపేటకు చెందిన జనసేన నగర సహాయ కార్యదర్శులు ఆకుల అశోక్, హరి నేతృత్వంలో నిర్వహించిన జయభేరి కార్యక్రమానికి అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టిసి వరుణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక రామ్ నగర్ జనసేన కార్యాలయం నుండి భారీ బైక్ ర్యాలీ గా రుద్రంపేట పంచాయతీ వికలాంగుల కొట్టాలకు చేరుకున్నారు. స్థానిక నాయకులు పూలవర్షం కురిపిస్తూ డప్పు వాయిద్యాలు బాణా సంచాలతో వరుణ్ కు స్వాగతం పలికారు. రుద్రంపేట పంచాయతీ మహిళలు హారతులు పడుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా టి.సి వరుణ్ వికలాంగుల కొట్టాల, అజయ్ జోష్ కాలనీలోని ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. స్థానికంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రుద్రంపేట పంచాయతీలో గత కొన్ని సంవత్సరాలుగా తిష్ట వేసిన సమస్యల గురించి తనకు తెలుసునని, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని పేర్కొన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో భాగంగా జనసేన జయభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, జనసేన టిడిపి పార్టీలను ఆదరించి ప్రజా ప్రభుత్వ స్థాపనకు సహకరించాలని వరుణ్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం ఆధ్యాంతం జై పవన్ కళ్యాణ్.. జై చంద్రబాబు నాయుడు.. వరుణ్ నాయకత్వం వర్ధిల్లాలి అన్న నినాదాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె



ఈశ్వరయ్య, రుద్రంపేట పంచాయతీ తెలుగుదేశం నాయకులు వైస్ ప్రెసిడెంట్ వరుణ్ చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు రాపా ధనుంజయ, సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, సిద్దు, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు సదానందం, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, దరాజ్ భాషా, నగర కార్యదర్శిలు కుమ్మర మురళి, లాల్‌సామి, అంజి, సంపత్, నాగార్జున, వెంకటరమణ, వీరమహిళలు అనసూయ, సరిత, అంజలి, వర్షిత, అరుణ, రమాదేవి, వరలక్ష్మి, , జిల్లా చిరంజీవి ఫ్యాన్స్ మాజీ అధ్యక్షులు ఎస్.షామీర్, కె సురేష్ నాయకులు మధుసూదన్, ఎస్.నజీర్, డాలర్ మధు, విజయ్ భాస్కర్, చిరు, చందు, రహీం భాష, హిద్దు, సల్మాన్, పెండ్లిమర్రి శీన, శివ, షేక్షావలి, సాదిక్, వంశీ, నౌషాద్, సాదిక్, శివ, వడ్డే పవన్, తెలుగుదేశం పార్టీ నాయకులు బూత్ కన్వీనర్ గవ్వల శ్రీనివాసులు, వడ్డే గజేంద్ర, టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యాలు, సుధాకర్, చిత్త రాజశేఖర్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు పిరికిపంద చర్య

రొళ్ల, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా రాప్తాడు వద్ద సిద్ధం సభలో ఆంధ్ర జ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణ పై జరిగిన దాడి , అలాగే కర్నూల్ లో ఈనాడు కార్యాలయం పై జరిగిన దాడి పిరికి పంద హేయమైన చర్య అని మండల యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు తీవ్రంగా ఖండించింది. బుధవారం స్థానిక రొళ్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద విలేకరులపై దాడిని ఆపాలని విలేకరులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ లేకపోవడం తో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మంజునాథ్ కు వినతి పత్రం అందించారు.వృత్తి ధర్మంలో భాగంగా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులపై దుర్మార్గంగా దాడులకు తెగబడడం ఉన్మాద చర్య అని విలేకరులు మండిపడ్డారు. రాజకీయ పార్టీలు ఏదైనా ఉంటే యాజమాన్లతో చూసుకోవాలి కాని జర్నలిస్టులపై భౌతిక దాడులకు పాల్పడడం సహించరానిదని ఆందోళన వ్యక్తం చేశారు ఇటీవల జర్నలిస్టులపై దాడులు రాష్ట్రంలో పరిపాటిగా మారాయని... ఇప్పటికైనా ఇలాంటి వాటిపై రాజకీయ పార్టీల నేతలు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విలేకరులు ఈనాడు నాగరాజు, ఆంధ్ర జ్యోతి జగనాథ్, విశాలాంధ్ర బీమరాజు, నేటి సూర్య కామరాజు, ఆంధ్ర ప్రభ రామాంజి నాయక్, ఈ సీమ తిమ్మరాజు, అక్షర పాల్గొన్నారు.



## మహా సభను విజయవంతం చేయండి

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆల్ ఇండియా బంజా రా సేవా సంఘం ఆధ్వ ర్యంలో ఈ నెల 25న కదిరి పట్టణంలో సింహ గర్జనకు సంబం ధించి పోస్టర్లను ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాంప్రసాద్ ఆవిష్క రణ చేయడం జరి గింది. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులు పెద్ద సంఖ్య లో పాల్గొని లక్ష మంది తో జాతి ఉనికి కోసం రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా బం జారాలో పడుతున్న కష్టాలు వారి సమస్య లపై సింహ గర్జన జయప్రదం చేయాలని విజ యవంతం చేయా లన్నారు.ఈ కార్య క్రమంలో ఆల్ ఇండి యా బంజారా సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయక్, శ్రీరాములు నాయక్, నరసింహులు నాయక్, హరి నాయక్, బంజారా నాయకులు పాల్గొన్నారు.



## పెన్షన్ మంజూరు చేయండి సారు..

**– 10 అడుగులు కూడ నడవలేని స్థితి...**

**పుట్టపర్తి కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అన్ని అర్హతలు ఉన్న పెన్షన్ మంజూరు కావడం లేదని శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో నివాసం వుంటున్న లక్ష్మినారాయణమ్మ ఆవేదన చెందారు. లక్ష్మి నారాయణమ్మకి భర్త నాగేంద్ర, కూతురు మేఘన ఉన్నారు. వీరు ముగ్గురు బ్రాహ్మణపల్లిలోని జగనన్న కాలనీలో ఉంటున్నారు. ఆమె దాదాపు 80 శాతం వికలాంగురాలు. వాకర్ ఉన్న 10 అడుగులు కూడ నడవలేని స్థితి ఆమెది. ఏదో తెలియని వ్యాధి రావడంతో ఒంట్లో ఎముకలు పూర్తిగ ఆరిగిపోయాయని, అప్పటి నుంచి పూర్తిగా మంచానికి పరిమితం కావాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఇంట్లో కుమార్తె వండిపెడితే తింటుంది, లేదంటే పస్తు పడుకోవాల్సిందే. భర్త కూలకి వెళ్ళి డబ్బు తెస్తే కాని పూట గడవని స్థితి వాల్లది. 4 సంవత్సరాల నుంచి పెన్షన్ కోసం ఎన్నిసార్లు అప్లై చేసిన పదేపదే రిజెక్ట్ చేస్తున్నారని కన్నీరుపెట్టుకున్నారు. ఇప్పుడు ఎండల తీవ్రత వల్ల బయట సైతం కూలి పనులు లేకపోవడంతో, తమ కుటుంబం పస్తులు పడుకుంటున్నామని కన్నీటి పర్యంతమయ్యారు. సిఎం జగన్మోహన్ రెడ్డి ఏంతో మందికి సహాయం చేస్తున్నారు. ముఖ్యమంత్రి , స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఇప్పటికైన స్పందించి తమకు పెన్షన్ మంజూరు అయ్యేలా చూడాలని ఆమె కోరారు. అదేవిధంగా దాతలు ఎవరైనా ఆర్థికంగా సహాయం చేస్తే తమను ఆదుకున్న వారు అవుతారని, వచ్చిన డబ్బుతో ఏదైనా వ్యాపారం చేసుకొని తమ కుటుంబం జీవనం సాగిస్తామని నారాయణమ్మ వేడుకొన్నారు.



## జనసేన – టీడీపీలతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:జనసేన ,టీడీపీ పార్టీల కలయిక రాష్ట్ర భవిష్యత్తు కోసమేనని, ఉమ్మడి ప్రభుత్వంతోనే రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి సాధ్యమని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ కోఆర్డినే టర్ పెండ్యాల శ్రీలత పేర్కొ న్నారు. బుధవారం జనసేన పార్టీ మహిళ కార్యాలయంలో అనంతపురం అర్బన్ నియోజక వర్గ ప్రజలకు టిడిపి, జనసేన కూటమి చేపట్టబోయే సంక్షేమ, అభివృద్ధి పై ముదిరించిన ప్రత్యేక గోడ పత్రికలను ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చేది జనసేన టీడీపీ ఉమ్మడి ప్రభుత్వమే అని జగన్ రెడ్డిని రాష్ట్రం నుంచి తరిమి కొడదామని అన్నారు.

## రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో నెట్టిన జగన్ రెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక అస్తవ్యస్త విధానాలతో రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పేర్కొన్నారు. బుధవారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 33వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 12వ డివిజన్ లో పర్యటించి మహిళలతో మమేకమయ్యి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని జగన్ రెడ్డి ఆర్థిక సంక్షేభంలో నెట్టాడని రాష్ట్ర వార్షిక ఆదాయం కంటే వార్షిక అప్పులే ఎక్కువగా ఉన్నాయని ఉద్యోగ ఉపాధి కల్పనకూడా ఏమి లేదని దీనికి తోడు పేద ప్రజలను వైకాపా ప్రభుత్వం పట్టించుకోకుండా జగన్ రెడ్డి సామాజిక వర్గానికే కొమ్ము కాస్తు నామినేటెడ్ పదవులతో పాటు ప్రభుత్వ కాంట్రాక్ట్ లు వారికే కేటాయిస్తున్నారని జగన్ రెడ్డి సామాజిక సాధికారతను తుంగలో తొక్కరని బీసీ,ఎస్సీ,ఎస్టీ లకు సముచిత స్థానం జనసేన టీడీపీ పార్టీలే కల్పిస్తాయన్నారు. అందరు ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుకు మీ ఓటు వేసి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీసీల పేరుతో రాజకీయాలు చేస్తే సహించేది లేదు



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ పుట్టపర్తి నియోజకవర్గం , శిల్ప రామం లో బీసీల సభా అంటూ నలుగురిని వెంట వేసుకుని రాజకీయ లబ్ధి కోసం మీటింగులు పెడుతు న్నారని బీసీ జిల్లా బోయ వాల్మీకి సాధికారత అధ్యక్షుడు రామాంజనేయులు మండిపడ్డారు. ఎలక్షన్స్ వచ్చేసరికి ఎక్కడలేని ప్రేమ ఆప్యాయత బీసీల మీద బీసీ నాయకులకు వచ్చేస్తుందని ఇన్ని రోజులు ఎక్కడ ఉంటారో తెలియదు.ఎలక్షన్స్ ముందు వస్తారు. మా బీసీలు మ బంధువులు అని. మీటింగులు అంటారు. బీసీలు రాజకీయంగా ఎదగాలం టారు. బీసీలంతా ఏకం కావాలి అంటారు.. కనీసం ఇన్ని రోజులు బీసీలు సచ్చారా బ్రతికారా అని కూడా పట్టించుకోలేదు.. కానీ ఇప్పుడు మాత్రం ఎక్కడ లేని ప్రేమ చూపిస్తు న్నారు...మీకు టికెట్ వచ్చాక మీరు మీ కుటుంబం తప్ప ఎవరిని ఎదగనివ్వరు. లేదా మీకు టికెట్ ఇవ్వకపోతే. అక్కడున్న నాయకు లతో డబ్బులు తీసుకొని లాలూచీ పడతారు .తర్వాత దీనివల్ల మీరు ఎదుగుతారేమో గాని బీసీ కులాలు మాత్రం ఎప్పటికీ ఎదగవు.. ఎందుకో తెలుసా మీలాంటి బీసీ నాయకులు ఉన్నంతకాలం. బీసీల పరిస్థితి ఇంతే.. మీరు రాజకీయ ఎదగడానికి మమ్మల్ని ఎందుకు బలి చేస్తారని వాళ్ల రాజకీయ లబ్ధి కోసం మనల్ని వాడుకోవాలని చూస్తున్నారు. బిసి సోదరులం దరూ గమనించాలని మనవి.. ఎలాగైనా పల్లె రఘునాథ రెడ్డి గారికి టికెట్ రాకుండా చేయాలని వాళ్లు ప్రయత్నాలు చేస్తున్నారు. బీసీలంతా పల్లెగారి వెంటే ఉన్నామని నిరూపించే టైం వచ్చింది.. బీసీలకు పల్లె రఘునాథ్ రెడ్డి గారు న్యాయం చేశాడు.చేస్తున్నాడని రాబోయే రోజుల్లో కూడా పల్లె గారి వెంట బీసీ లంతా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ నాయకులు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి7 అంబులెన్స్ రమేష్, కొత్తచెరువు టౌన్ కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి బళ్ళారి సుధాకర్, బోయ వాల్మీకి సాధికారత నియోజకవర్గం అధ్యక్షుడు బండ్లపల్లి రాజు,కేశప్ప, గాండ్లసంఘం అధ్యక్షుడు శివ,సోము తదితరులు పాల్గొన్నారు.



## పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు తీసుకోండి..

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలం లోని డ్రై ల్యాండ్ హార్టికల్చర్ కింద పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులను ఆసక్తి ఉన్న రైతుల నుంచి తీసుకోవాలని ఏపీఓ ఓబుళప్ప సూచించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు అన్ని గ్రామ పంచాయతీ లలో కూలీలకు పనులు కల్పించాలని, వచ్చే ఆర్థిక సంవత్సరానికి 320 ఎకరాలకు డ్రై ల్యాండ్ పండ్ల తోటలపెంపకం కు అన్ని గ్రామ పంచాయతీ ల నుండి దరఖాస్తులు, (జాబ్ కార్డు పట్టా పాసుబుక్ , వన్ బీ, చిన్న, సన్నకారు రైతు సర్టిఫికెట్ ) తో దరఖాస్తులు తీసుకోవాలని అందరు ఉపాధి సిబ్బందికి ఈ సమావేశంలో తెలియజేశారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ విద్యుత్ షాక్కు గురైె రైతు నాగభూషణం(44) మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. ఈనెల 19వ తేదీన తన వ్యవసాయ పొలం వద్ద ట్రాన్స్ఫార్మర్ లైన్ వేస్తుండగా విద్యుత్ షాక్ కు గురయ్యాడు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగిందని వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. లోడ్ కన్వర్షన్ ఇచ్చామని చెప్పి తమ వారిని పొట్టన పెట్టుకున్నట్లు వారు కన్నీరు మున్నీరుగా విలపించారు. విద్యుత్ షాక్ తో తీవ్ర గాయాల పాలైన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతూ అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకటేశులు

మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం నూతనంగా తహసిల్దార్‌గా వెంకటేశులు



బాధ్యతలు స్వీకరించారు. ఈయన రాకను పురస్కరించుకొని డిప్యూటీ తహసిల్దార్ బాల ఆంజనేయులు, ఆర్ ఐ చంద్రశేఖర్ రావు, ఈ డి టి మారుతి ప్రకాష్, తసిల్దార్ వెంకటేశులు కు శాలువాతో సత్కరించి పూలమాల వేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని గుత్తి రోడ్డు బల్ల కన్వెన్షన్ హాల్ వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సింగనమల మండలం ఏకుల నాగేపల్లి గ్రామానికి చెందిన మనోజ్ కుమార్ (18) అనే యువకుడు అనంతపురం నగరానికి వస్తుండగా బల్ల కన్వెన్షన్ హాల్ వద్ద ఎదురుగా వచ్చిన ఆటో ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా వాహనం అదుపుతప్పి కింద పడడంతో అతని తల మీద నుంచి లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రాంగ్ రూట్లో వచ్చిన ఆటో ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని స్థానికులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి సిసి ఫుటేజ్ ను ట్రాఫిక్ పోలీసులు పరిశీలించి నిర్ధారణ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదంలో మృతి చెందిన మృతదేహాన్ని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నా స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారు..

### - న్యాయం చేయాలని బాధితుడు ఆవేదన

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలంలోని పాపంపేట పొలంలో సర్వే నెంబర్ 15 లోని ఐదు సెంట్ల స్థలాన్ని రిజిస్ట్రేషన్ స్థలాన్ని కొనుగోలు చేశానని, నా ఫ్లాట్ నెం.140 అని, ప్రస్తుతం ఈ స్థలంలో కురుబ నాగమణి అనే ఆమె తనదని ఆ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తానని, న్యాయం చేయాలని బాధితుడు అంకె లక్ష్మన్న బుధవారం విలేకరులతో వాపోయాడు. లక్ష్మన్న మాట్లాడుతూ నేను వికలాంగుడు అని,ఆటో తోలుతూ భార్య, పిల్లలుని పోషించు కుంటున్నానన్నారు. నేను పాపంపేటలో కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాన్ని అనంతపురం మండల సర్వేరు సర్వే చేసి రిపోర్టు కూడా ఇచ్చినారని,ఈ స్థలము లోనికి కురవ నాగమణి అనే ఆమె సర్వే నెంబర్ 14/2 డిఫారం పట్టా అనంతపురం ఎమ్మార్వో జారీ చేశారని చూపిస్తూ నా స్థలములోనికి అక్రమ ప్రవేశం చేస్తుందని వాపోయారు. ఈ డిఫారం గురించి ఆర్ టి యాక్ట్ ద్వారా సమాచారం అడగగా ఈ డి ఫారం చెల్లదని అనంతపురం తాసిల్దార్ ఇండస్మెంట్ కాపీ ఇచ్చారన్నారు. ఈ విషయంపై అనంతపురం జిల్లా ఎస్పీని స్పందన ద్వారా ఫిర్యాదు చేశాను. ఈ విషయంలో ఎస్పీ స్పందించి ఇలాంటి భూ కబ్జా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మాకు హామీ ఇచ్చారన్నారు. అనంతపురం రూరల్ డిఎస్పి శివారెడ్డి, సిఐ రామకృష్ణారెడ్డిని కలిశాను ఈ విషయం విచారించి నీకు తప్పకుండా న్యాయం చేస్తామని నాకు హామీ ఇచ్చారన్నారు. ఇలాంటి భూ కబ్జా వారిపై చట్టపరంగా శిక్షించి నాకు న్యాయం చేయాలని అంకె లక్ష్మన్న జిల్లా ఉన్నతాధికారులను కోరాడు.

## 28న ఢిల్లీ కార్యక్రమం



కదిరి, మేజర్ న్యూస్ :ఈనెల 28వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. అందులో భాగంగా బుధవా రం పట్టణంలో పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఎస్ఏ జిల్లా అధ్యక్షులు నరసింహులు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఉపేంద్ర ఆర్ఎస్వైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశంలో మోడీ ప్రభుత్వం పది సంవత్సరాల పాలన పూర్తవుతున్న విద్యా యువతకు ఉపాధి చూపడంలో విఫలమైందని ఆరోపించారు. కిరణ్ కుశ పాలనను వ్యతిరేకిస్తూ పది సంవత్సరాల ఉపాధి అవకాశాలు లేక ఎంతోమంది యువకులు నిరుద్యోగులు అయ్యారని ఆరోపించారు. ఎం ఈ పి 20 20 విద్యా లోన్ ఆధారిత విధానాన్ని రద్దు చేయాలి యూనివర్సిటీ లలో మత పరమైన దాడులను అరిక ట్టాలని, విద్యార్థి సంఘ ఎన్నికలను పునరుద్ధరించాలని, నాలుగు సంవత్సరాల డిగ్రీను రద్దుచేసి మూడు సంవత్సరాలు కొనసాగించాలని, ఇతర డిమాండ్లతో ఈ చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నట్లు నాయ కులు పేర్కొ న్నారు. క్రమంలో నాయకులు రంజిత్ పృధ్వీరాజ్, పవన్ కుమార్, రెడ్డి పవన్, దర్శన్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పి సీఈఓను కలిసిన వైఎస్ఆర్‌టిఎఫ్ ఓబుళపతి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:



అనంతపురం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ( సీఈఓ ) వైకోం నదియా దేవిని ఆంధ్రప్రదేశ్ వైయ స్సార్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ఓబుళపతి బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు పిఎఫ్ లోన్స్ , పిఎఫ్ ఫైనల్ పేమెంట్స్ ఫైల్స్ త్వరగా పంపించాలని విజ్ఞప్తి చేశారు. జడ్పీ సీఈవో సానుకూలంగా స్పందించినట్లు ఓబులపతి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ టీడీపీ నాయకుడు

### - ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్...



రామగిరి మేజర్ న్యూస్:. రాప్తాడు నియోజకవర్గం, కనగానపల్లి మండ లం, నెమలివరం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు లక్ష్మీనారాయణ ఇవాళ ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి లక్ష్మీనారాయణ ను తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ బుధవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వారికి 50వేల ఆర్థిక సాయం చేయడంతో పాటు అవసరమైతే మెరుగైన చికిత్స కోసం బెంగళూరు తరలిస్తామని చెప్పారు. అధైర్య పడవద్దని అన్ని రకాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అదేవిదంగా అనంతపురం రూరల్ మండలం, ఇటికలపల్లి గ్రామానికి చెందిన బుట్రా విజయ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారికి కూడా 20వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడంతో పాటు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది...

## మనోజ్ మృతదేహానికి నివాళులులర్పించిన దండు శ్రీనివాసులు

శింగనమల మేజర్ న్యూస్ : శింగనమల మండలం గుమ్మేపల్లి పంచాయతీ ఏ కుల నాగేపల్లి గ్రామానికి చెందిన బి మనోజ్ బుధవారం ఉదయం 10 గంటల సమయంలో అనంతపురంలోని మార్కెట్ యార్డ్ వద్ద రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం మనోజ్ మృతదేహాన్ని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మార్చురీలో మనోజ్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాలకు 10,000 పదివేల రూపాయలు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో దాసరి గంగాధర్ మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప ,బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ ,టియన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వహకార్యదర్శి బండి పరుశురాం, తెలుగుయువత పార్లమెంట్ అధికార ప్రతినిధి కోటిరెడ్డి, బిసి సెల్ పార్లమెంటు అధికార ప్రతినిధి బండి పరుశురాం, శింగనమల నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, దండు సతీష్ రాయల్,మాజీ ఎంపీటీసీ మల్లికార్జున ,ప్రసాద్ నాయక్, జంఘంశెట్టి నవీన్, వడ్డే పవన్, తదితరులు పాల్గొన్నారు.





























# వైభవంగా సీతారాముల ప్రతిష్ఠ

### – పాల్గొన్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

నల్లచెరువు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఉబిచెర్ల పంచాయితీ లోని గొర్లవాండ్ల పల్లి యందు గత 3 రోజు లుగా శ్రీ సీతా రాము లు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండుగా జరిగింది. సంప్రదాయ పద్ధతిలో హెూమాలు, అర్చనలు, అభిషేకాలు, పండి తుల వేద మం త్రాలతో బుధవారం ఉదయం శ్రీ సీతా రాములు విగ్రహనికి ప్రాణ ప్రతిష్ట చేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలనుండి తరలివచ్చి స్వామి వారినీ దర్శించుకు న్నారు. ఎమ్మెల్యే పీవీ సిద్దా రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నా రు. గ్రామస్తులు దుషా లవతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానిం చారు. ఆలయ అభి వృద్ధికి కృషి చేస్తామన్నారు. సీతా రాములు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాయకం అన్నారు. ఎంపీపీ రమణా రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ జయచంద్రా రెడ్డి, సర్పంచ్ బికారి సాబ్, ఎంపీటీసీ నరసింహా రెడ్డి, నాగ బాయారెడ్డి, యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి, డైరక్టర్ చంద్రా రెడ్డి, కాంట్రాక్టర్ హరి, ఆనంద్ రెడ్డి, మాజీ సర్పంచ్ విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు.



## బయాన్ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని కొవ్వూరు నగర్ లో ఉన్న నిమ్రా మసీదులో బుధవారం రాత్రి నిర్వహించిన బయాన్ కార్యక్రమంలో నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, వైఎస్ఆర్సిపి నాయకులు మెహరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బెంగళూరుకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త షైబుల్లా ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లా సూచించిన మార్గంలో పయనించాలని కోరారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరితో ప్రేమతో మెలగాలని కోరారు. ప్రపంచంలో శాంతిని కోరుకునే విధంగా ప్రతి ఒక్కరూ ప్రత్యేక దువాను ఆచరించాలని కోరారు. ఇహ పర లోకాలలో అత్యుత్తమమైన వ్యక్తులకే స్థానం ఉంటుందని ఇతరులతో ద్వేషం పగ ఈర్ష కలిగిన వారు స్వర్గంలో ప్రవేశించరని తెలిపారు. సాటి మానవుల పట్ల ప్రేమ దయ దాతృత్వ గుణాలను కలిగి ఉండాలని కోరారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి డివిజన్ లో పలు పోలింగ్ కేంద్రా లను మౌలిక వస తులను జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు పరిశీలించారు. కదిరి రూరల్ మండలంలోని ముత్యాల చెరువు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం సందర్శించారు. అలాగే కుమ్మరి వాండ్ల పల్లి మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ పాఠశాల పోలింగ్ కేంద్రం 145,146 కేంద్రాలను సందర్శిం చారు. కదిరి మండ లంలోని గంగన్న గారి పల్లి ఎంపీపీ స్కూల్ పోలింగ్ కేంద్రం 149 సందర్శించారు. కార్యక్ర మాలలో కదిరి ఆర్డీవో వంశీకృష్ణ, ఎమ్మార్వో, రెవెన్యూ సిబ్బంది పాల్గొ న్నారు.

### ఎన్నికల విధివిధానాల పట్ల

## ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

- త్వరలో జరుగనున్న ఎన్నికలలో పోలీసులు చేయాల్సిన విధులపై ప్రత్యేక శిక్షణ
- పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ దిశానిర్దేశం




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఎన్నికల విధివిధానాల పట్ల కానిస్టే బుళ్ల నుండీ సి.ఐ ల వరకు ప్రతీ ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సూచించారు. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో పోలీసులు పాటించాల్సిన విధి విధానాలు, చేపట్టాల్సిన విధులపై ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కానిస్టేబుళ్ల నుండీ సి.ఐ ల వరకు పాల్గొన్న ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ గారు పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండీ ముగిసే వరకు గల పోలీసుల పాత్ర– విధులు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికలలో అక్రమాలకు అడ్డుకట్ట, శాంతిభద్రతల పరిరక్షణ, తదితర అంశాలపై ఎస్పీ గారు దిశానిర్ధేశం చేశారు. రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్ ఈ శిక్షణలో భాగంగా ఎన్నికలకు సంబంధించిన పలు విషయాలపై క్షుణ్ణంగా అవగాహన చేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి, పలువురు సి.ఐ లు, ఎస్సైలు, ఏఎస్సైలు, హేడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

### సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న

## వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్..

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని ఉబిర్ల పంచాయతీ గొర్లవాండ్ల పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాల యంలో సీతారాముల విగ్రహ ప్రతిష్టకు వైఎస్ఆర్ సీపీ ఎమ్మె ల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ పాల్గొన్నారు. రూ.50 వేలు విరాళం అందజేశా రు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు బత్తల హరిప్రసాద్ ,వైఎస్సార్సీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి ,జడ్పిటిసి విశ్వనాథ్ రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, సర్పంచ్ సమీవుల్లా ,ఎంపీటీసీ నరసింహారెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ చంద్ర రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి మధు సూదన, తదితరులు పాల్గొన్నారు.